వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 15, మార్చి 2025 16 పేజీలు

## పక్కాగా సీఎం పర్యటన ఏర్పాట్లు



16లో.. సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే - జిల్లా అధికారులు

కాంటిజెంట్ ఫండ్ స్వాహా...
రీజనల్‌లో 220 ఆయుష్ హాస్పిటల్స్‌కు అందని ఫండ్...
అడిగే వారు లేరు..
ఇచ్చే వారు లేరు..



# రీజనల్ ఆయుష్‌లో ఆర్‌డిడి చేతివాటం...




హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: హన్మకొండ జిల్లా కేంద్రంలో ప్రాంతీయ ఉప సంచాలకుల ఆయుష్ శాఖ వరంగల్ జోన్‌లో రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ చేతివాటం ప్రదర్శించారు.వరంగల్ రీజనల్ లో ఉన్న ఆయుష్ హాస్పిటల్స్ కు ప్రతి నెల రావాల్సిన కాంటి జంట్ ఫండ్ అందడం లేదని ఆయుష్ హాస్పిటల్స్ డాక్టర్లు చెబుతున్నారు. ప్రతి హాస్పిటల్ కు ప్రతి సంవత్సరం నాల్గు సార్లు స్టేషనరీ ఖర్చులకు తెలంగాణ ప్రభుత్వం డబ్బులు ఒక్కో హాస్పిటల్ కు నెలకు 500 చొప్పున చెల్లిస్తారు. ఆయుష్ కింద ఆయుర్వేద, యునాని, హోమియోపతి, యోగ లాంటి హాస్పిటల్ పనిచేస్తాయి.

2లో..



# మేడిపల్లి, కమలాపూర్ అడవుల్లో పులి భయం..

### పులి అడుగులను గుర్తించి అవగాహన కల్పించిన అటవీ అధికారులు

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి, భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లుగా అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు. మహదేవపూర్, కాటారం మండలాల్లో సంచరించిస్తున్న పులి ఆ ప్రాంతం అటవీ ప్రాంతం తో పాటు మలహార్ మండల అటవీ ప్రాంతాన్ని చుట్టేస్తూ తన ఉనికిని చాటుకుంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేడిపల్లి, కమలాపూర్ అటవీ ప్రాంతాల్లో పులి సంచరించడం ఆయా మండలాల్లో కలకలం సృష్టిస్తోంది. ఈ క్రమంలో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు పులి అడుగు జాడలను గుర్తించి పశువుల కాపర్లు అడవుల్లోకి ..

2లో



# నాడు సాయి సహస్ర... నేడు ఉమా బిన్ని రైస్ మిల్..

2లో..

అధికారుల ఉదాసీన వైఖరితో సీఎంఆర్ ధాన్యం ఫ్రాడింగ్

రూ. 30 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం ?

ములుగు జిల్లాలో ప్రస్తుతం సీఎంఆర్ ధాన్యం సేఫ్ గా ఉన్నట్లేనా ?

ములుగు జిల్లాలో పక్కదారి పడుతున్న సీఎంఆర్ ధాన్యం ?

జిల్లాలో అక్రమార్కుల కారణంగా ఉత్తమ రైస్ మిల్లర్ల ఆబాసు పాలు



# మేలుకో... ఏం చేయాలో తెలుసుకో!

- వస్తువులు కొని మోసపోతున్నారా..?
- అయితే లాభపాటి పరిహారం ఇలా రాబట్టుకొండి
- నేడు వినియోగదారుల దినోత్సవం



2లో..

# రీజనల్ ఆయుష్‌లో ఆర్‌డిడి చేతివాటం...

మొదటిపేజీ తరువాయి

దాంట్లో భాగంగా నెల నెల ఖర్చులకు డబ్బులు అందాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ ఏ ఒక్క నెల కాం టి జెంట్ ఫండ్ అందడం లేదు. అట్టి డబ్బులు ఏకంగా ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఖాతాలో జమ అవుతుంది. స్టేషనరీ కొన్నట్టు బిల్లు లు చూపిస్తూ డబ్బులు డ్రా చేస్తున్నారు.

**డబ్బులు తీసుకొని స్టేషనరీ పర్చేస్ మరచి పోయారు..**

హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ప్రతి 3 నెలలకు ఒకసారి డబ్బులు డ్రా చేసుకుని హాస్పిటల్ కు స్టేషనరీ పంపడం లేదు అని ఆయా డాక్టరు లు వాపోతున్నారు. ప్రతి హాస్పిటల్ లో డాక్టర్లు స్టేషనరీ కొన్నట్టు చెపుతున్నారు. వరంగల్ రీజనల్ లో 463 డిస్పెన్సెర్ దవాఖానాలు ఉన్నాయి. ఒక్కో దవాఖానకు నెలకు 500 చొప్పున డబ్బులు వస్తాయి.

**స్టేషనరీ ఖర్చులకు డబ్బులు వచ్చాయి... డాక్టరు ప్రమీల దేవీ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్**



ఆయుష్ శాఖ కింద డబ్బులు వచ్చాయి అని వాటితో స్టేషనరీ కొన్నట్టు ,కానీ ఇప్పటి వరకూ హాస్పిటల్ కు ఎలాంటి స్టేషనరీ పంపిణీ చేయలేదని రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీల దేవీ స్వయంగా వార్త ప్రతినిధి కి తెలిపారు. ఆయుష్ కింద 3 దఫాలుగా, యునాని కింద 2 దఫాలుగా , హోమియోపతి కింద 2 దఫాలుగా డబ్బులు వచ్చినట్లు, డ్రా చేసినట్లు రికార్డ్స్ చూసి మారి వివరించారు .

**డబ్బులు వచ్చాయి, డ్రాచేసారు, కానీ సరుకులు కొనలేదు..**

ఆయుష్ హాస్పిటల్స్ కు సంబంధించిన డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, అట్టి డబ్బులు ఏకంగా డ్రా చేసినట్లు తెలిపారు. కానీ ఏమి చేశారు అనేది ప్రశ్న. డాక్టర్లు స్టేషనరీ ఖర్చులకు తంటాలు పడుతున్నారు. కానీ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ తన చేతి వాటం ప్రదర్శించి డబ్బులు డ్రా చేసి ఏమీ చేసిందని ఇక్కడ ప్రశ్న గా మిగిలింది. హాస్పిటల్ కు స్టేషనరీ 500 మాత్రమే ..ఒక్కో దవాఖానకు 500 రూపాయలు చిన్న మొత్తమే కావచు. రీజనల్ లో 463 దవాఖానాలు ఉన్నాయి. రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఈ లెక్కన ప్రతి నెల ఎంత డ్రా చేస్తున్నాట్టు, సంవత్సరనికి ఎన్ని లక్షలు డబ్బులు వస్తున్నాయో అనీ డాక్టర్లు పైకి అనలేక ,ఎవరికి చెప్పుకోలేక ఎవరికి వారే దిగమిందుతున్నారు..

# మేలుకో... ఏం చేయాలో తెలుసుకో!



**నెల్లికుదురు, మార్చి 15, ప్రభాతవార్త**

వేలకువేలు పోసి వస్తువులరు కొన్నప్పుడు సేవల్ని ఉపయోగించుకునే సందర్భాల్లో మోసపోయి చాలమంది లబోదిబోమంటారు.



అంతేతప్ప న్యాయం దిశగా ప్రయత్నించారు. దారి తెలియకపోవడమో లేదంటే ఎందుకులే ? అనుకునే ధోరణినే అందుకు కారణం కావోచ్చు, అయితే ఇలాంటి సందర్భాల్లో న్యాయాన్ని అందించేందుకు వినియోదారుల పోరాలు ఉంటాయని గుర్తించాలి. గుండుసూది నుండి విమానం వరకు ఏ కొన్నా.. ఎంత ఖర్చు చేసినా వాళ్ళను వినియోగదారులే అవుతారు. కొన్న వస్తువు నాణ్యత లేకపోయినా... సేవలు ప్రణాలకు తగ్గట్లుగా లేకపోయినా నష్టపోయేది వినియోగదారుడే. ఉదహారణకు...ఒక వ్యక్తి షాపుకెళ్ళి అయిల్ ప్యాకెట్ కొంటాడు. ఎక్స్ పైరీ డేట్ కంటే ముందే అ ప్యాకెట్ పాడైపొయింది. అలాంటి అప్పుడు మోసపోయామని బాదపడ్డు ఉండిపోనక్కర్లేదు. ఈ రోజుల్లో తినే ఆహారం నుండి వేసుకునే దుస్తులు తొడుక్కునే చెప్పులు అన్నీ కల్తిలచే వినియోగదారుడు మోసపోతున్నాడు, ఇక డబ్బు నష్టపోయినా మాట దేవుడెరుగు... మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్నారు కూడ, జరిగిన నష్టాన్ని చూస్తు భరించాల్సి న అవసరం వినియోగదారుడికి అస్పలు లేదు, వీటిని అడ్డుకట్ట వేయాలంటే తమ హాక్కులను గుర్తించి రక్షణ పొందవచ్చు అందుకే వినియోగదారుల హక్కులు బాద్యతలు తెల్సుకోవల్సి న అవసరం ఎంతైనా ఉంది. నేడు వినియోగదారుల దినోత్స వంను జిల్లా కేంద్రంలో నిర్వహించుకునున్నట్లు జిల్లా వినియోగదారుల సమాచారం కేంద్రం ఇంచార్జ్ డా. వింజమూరి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల హాక్కుల రక్షణకోసం భారత ప్రభుత్వం ఎన్నొ చర్యలు తీసుకుంటుందని, అందులో బాగంగానే వినియోగదారుల సంరక్షణ చట్టం 2019 దీని ప్రకారం వినియోగదారులకు మోసం జరుగుతే కఠినమైన శిక్షలు అమలు చేసేలా భారతప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు. తప్పుడు ప్రకటనలు, నకిలీ ఉత్పత్తులు, అన్యాయ వ్యాపార పదద్దతులు అరికట్టెందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడ్తుందన్నారు. ఎవ్వరికైనా అన్యాయం జరిగితే 1800..11..4000టోల్ ఫ్రీ నెంబర్‌కు పోన్‌చేసి పిర్యాదు చేయోచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణ చర్యలు తెలంగాణలో



టిఎస్ఆర్ఈడిసిఓ ద్వార గ్రీన్ ఎనర్జీని ప్రోత్స హిస్తు పర్యావరణ హితమైన ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జిల్లా స్దాయిలో వినియోగదారుల కేంద్రం జిల్లా కల్లెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని, వినియోగదారులకు ఏలాంటి నష్టం వాటిల్లిన కంజుమర్ ఫోరానికి నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయోచ్చునని, వినియోగదారులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని సూచించారు.

మహాబూబాబాద్ డిసిఐసి చైర్మెన్ డా. వింజమూరి సుధాకర్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ.... దేశన్యాయ వితరణలో ప్రజలకు ప్రగాఢమైన నమ్మకాలున్నాయి. అందులో ముక్యమైనది న్యాయం, న్యాయం తొందరగా దొరకదు దొరకన్విరు, దొరకడంలేదు, దొరికినా అది అత్యంత వెలగలది ప్రాణాలు పోతుంటాయి. తరాలు గడుస్తుంటాయి కానీ కొర్టులో దొరికేది వాయిదాలే తప్ప న్యాయం అంత తొందరగా దొరకదనేది చాలమంది అభిప్రాయం. ఇంకా చెప్పాలంటే మనం చచ్చేవరకు కోర్టులో న్యాయం దొరుకదనేది స్పష్టంగా వినిపిస్తున్న మాట.

**కంజుమర్ కోర్టులో......**

వినియోగదారుల హక్కులకు రక్షణ కల్పించేందుకు, వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్ధానమే వినియోగదారుల సేవా కేంద్రం (కంజుమర్ కోర్టు). దీని ద్వార కోర్టుకు పొకుండానే మద్యవర్తిత్వం ద్వారానే కేసుల పరిష్కారం సత్వరమే జరిగి వినియోగదారులకు సత్వర న్యాయం జరుగుతుంది.

**జిల్లా కేంద్రంలోని కంజుమర్ కేంద్రానికి వచ్చిన కేసులు**

ఇప్పటికి వరకు అనేక విధాలైన పిర్యాదులుగా రాగ వాటిలో రైతుల విత్తనాలకు సంబందించినవి, చిట్‌ఫండ్స్‌కు సంబందించినవి, పెట్రోల్ బంక్‌లో కల్తికి సంబందించినవి ఇలా అనేక కేసులతోపాటు నిత్యం వినియోగదారులు వినియోగించే కిరాణంలో షాపుల్లో మోసాలు, వంట గ్యాస్‌లో తక్కువ వస్తుందనే పిర్యాదులు, తాము కొనుగోలు చేసినవి నఖిలీవని మోసపొయిన బాదితులు పిర్యాదు ఇలా అనేకం వస్తునే ఉంటాయి..

**ఇప్పటి వరకు పరిష్కరించబడిన కేసులు**

చిట్‌పండ్స్‌లో మోసపోయిన బాదితులకు 20మందికి న్యాయం చేశాం, మేల్ ఫీ మేల్ విత్తన రైతులు 30 మందికి, ఫర్టిలైజర్స్‌తోపాటు మొక్కజొన్న విత్తనాలలో మోసపోయి బాదితులు 10మందికి, హిరోహొండ షోరూమ్ వ్యాపారమోసపోయిన బాదితులకు, ఇన్సురెన్సు కంపెణీలు, నాణ్యతలేని అధిక ఫీజులు వసులు చేస్తున్న పాఠశాల బాదితులు, కొరియర్ మోసాలు, అన్‌లైన్ మోసాలు, రైతు బీమా బాదితులు 15 మందికి ఇలా జిల్లా కంజుమర్ కేంద్రానికి ఫిర్యాదులు చేసిన వారికి పరిష్కంచాం. సమాజంలో జరుగుతున్న వినియోగదారులు వినియోగించుకుంటున్న ఇది, అది అని కాకుండా వినియోగదారునికి నష్టం వాటిల్లి ప్రతి కొనుగోలు విషయంలో ఈ నెంబర్‌కు సమాచారం అందించండి సెల్ నెం: 9440874432.

## మేడిపల్లి, కమలాపూర్
# అడవుల్లో పులి భయం..



మొదటిపేజీ తరువాయి

వెళ్లోద్దని సూచిస్తున్నట్లు అటవీ రేంజ్ అధికారి నరేష్, సెక్షన్ అధికారి సంతోష్, బీట్ అధికారి సరిత తదితరులు పాల్గొన్నారు.

# నాడు సాయి సహస్ర... నేడు ఉమా బిన్ని రైస్ మిల్...

**ములుగు, మార్చి 10, ప్రభాతవార్త :**



ములుగు జిల్లాలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా సిఎంఆర్ ధాన్యం పక్కదారి పడుతుంది. గతంలో ఈ జిల్లాలో పని చేసి బదిలి పై వెళ్లిన కొంతమంది సివిల్ సప్లై అధికారుల కారణంగా జిల్లాలో ఇప్పటివరకు సుమారు రూపాయల 30 కోట్ల నష్టం జరిగినట్లు తెలుస్తుంది. నాడు ములుగు జిల్లా కేంద్రంలో సాయి సహస్ర రైస్ మిల్లులో సుమారు 12 కోట్ల సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టగా ప్రస్తుతం ఫైన్ లతో కలిపి సుమారు రూపాయలు 20 కోట్ల వరకు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. మంగపేట మండలం బోర్ నర్సాపూర్ లోని రైస్ మిల్లు సైతం సుమారు 10 కోట్ల ధాన్యం పక్కదారి పట్టినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం రామచంద్రాపూర్ గ్రామంలోని ఉమా బీన్ని రైస్ మిల్లులో సుమారు మూడు కోట్ల సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టడంతో జిల్లాలో ప్రస్తుతం సేకరించిన సీఎంఆర్ ధాన్యం మిల్లులో సురక్షి తంగా ఉన్నట్లేనా ? అనే అనుమానం వ్యక్తం అవుతుంది. ములుగు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ సిఎంఆర్ ధాన్యం విషయంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా భూత్వానికి సకాలంలో బియ్యం అందించాలని, మిల్లర్లకు బలంగా సూచిస్తున్నప్పటికీ కొంతమంది మిల్లర్ల కారణంగా జిల్లాలో మంచి పేరున్న మిల్లర్లు సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోనే ఎన్నో సమస్యలను అధిగమిస్తూ సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించడంలో ములుగు జిల్లా మిల్లర్లు ముందున్నారు. అయితే జిల్లాలో ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న సాయి సహస్ర రైస్ మిల్లులో కూడా సుమారు 20 కోట్ల వరకు సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టినట్లు అధికారులు ధ్రువీకరించి మిల్లు యాజమాన్యంపై కేసులు సైతం నమోదు చేశారు. మంగపేట మండలంలోని బోరు నరసాపూర్ రైస్ మిల్లు సైతం కోట్లాది రూపాయల సీఎంఆర్ ధాన్యాన్ని మిల్లు యజమాని అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకుని కనిపించకుండా పోయినట్లు సమాచారం. సదర్ మీల్లు యజమానికి కనీసం నోటీసులు అందజేద్దామన్న అధికారులకు అతడు కనిపించడం లేదు. ఈ వ్యవహారం అంతా గత నాలుగు సంవత్సరాల నుంచి జరుగుతుంది. రామచంద్రపురం గ్రామంలోని ఉమా బిన్ని రైస్ మిల్లు గత రెండు సంవత్సరాలుగా సీఎంఆర్ ధాన్యాన్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న విషయం అధికారులకు బాహాటంగా తెలిసినప్పటికీ ఆ మిల్లర్లపై అప్పటి అధికారులు ఉదాసీన వైఖరి ప్రదర్శించారు. సీఎంఆర్ ధాన్యమే కాకుండా సదరు మిల్లర్ నేరుగా రైతుల నుండి కొన్న ధాన్యానికి కొంతమంది రైతులకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసినట్లు సమాచారం. 2023 24 ఖరీఫ్ మరియు రబీ సీజన్ కు సంబంధించిన సుమారు 604 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి ఉమా బిన్ని రైస్ మిల్లు యజమాని ఇవ్వాల్సి ఉంది. ఈ ధాన్యం విలువ సుమారు రూపాయలు 2 కోట్ల 16 లక్షల విలువ చేస్తుంది. రైస్ మిల్లులో ఉన్న సిఎంఆర్ ధాన్యం మిల్లులో సేఫ్ గా ఉందా లేదా అనే విషయాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారులు తరచూ పర్యవేక్షణ చేస్తూ ధాన్యం పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత ఉంటుంది అయితే కొంతమంది అధికారుల కారణంగా అక్రమాలకు పాల్పడే మిల్లర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

**ప్రస్తుతం మిల్లుల్లో సీఎంఆర్ ధాన్యం సేఫ్ గా ఉన్నట్లేనా ?**

ములుగు జిల్లాలో నీ రైస్ మిల్లులో సిఎంఆర్ ధాన్యం సురక్షి తంగా ఉన్నట్లేనా అనే అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారుల నిరక్ష ్యంల్ల కారణంగా జిల్లాలో నీ మూడు మిల్లులో భారీ ఎత్తున కుంభకోణం జరిగింది గతంలో రెండు మిల్లుల్లో జరిగిన అవకతవకల్ని ప్రభాతవార్త వెలుగులోకి తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం ఉమా బి న్ని రైస్ మిల్లులో జరిగిన భారీ కుంభకోణానికి ప్రభుత్వం నష్ట పోయే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం పని చేస్తున్న సివిల్ సప్లై అధికారులు స్పందించి ఉమా బిన్ని రైస్ మిల్ పై దాడి జరిపి రైస్ మిల్లును సీజ్ చేయడం అభినందనీయం. ఇప్పటికీ జిల్లాలో ఉన్న సుమారు 30 రైసు మిల్లులలో ఉన్న ధాన్యం సురక్షి తంగా ఉందా లేదా అనే విషయంపై అధికారులు ఎప్పటికప్పటికీ పర్యవేక్షణ చేస్తూ సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## పండుగవేళ విషాదం..

### - తండ్రి-కుమారుడికి విద్యుత్‌షాక్
### - ఘటనలో కుమారుడి మృతి

*జనగామ టౌన్, మార్చి14 ప్రభాతవార్త :*

విద్యుత్‌షాక్ ప్రమాదానికి తండ్రి కుమారుడు గురికాగా, ఘటనలో కుమారుడు మృతిచెందడంతో హోలీ పండుగవేళ వారి ఇంట విషాదం నెలకొంది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన సందెల వెంకటేశ్వర్లు -స్వప్న దంపతులు జనగామలో నివాసం ఉంటున్నారని,వెంకటేశ్వర్లు జనగామ డిపోలో కండక్టర్ పని చేస్తున్నారని, వీరికి ఇద్దరు కుమారులుకాగా, కొద్ది నెలల క్రితం జనగామ పట్టణంలోని వడ్లకొండ రోడ్డు సమీపంలో బ్రాహ్మణవాడలో వెంకటేశ్వర్లు సొంతింటి నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఈ క్రమంలో ఇంటి నిర్మాణం దాదాపుగా పూర్తికాగా, కొద్దిరోజుల్లో గృహ ప్రవేశం కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారని ఈక్రమంలో కొత్తగా గోడ నిర్మించడంతో గోడకు నీళ్లు పడదామని శుక్రవారం ఉదయం వెంకటేశ్వర్లు తన పెద్ద కుమారుడు సందెల కనిష్కవర్ధన్(12)తో కలిసి నిర్మాణంలో ఉన్న ఇంటికి వెళ్లాడని, అక్కడ విద్యుత్ దీపంకు సంబంధించిన వైరు తెగిపడి ఉండగా సదరు వైరును అతికించడానికి వెంకటేశ్వర్లు ప్రయత్నిస్తుండగా ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురయ్యాడని, ఇదే క్రమంలో తండ్రిని పట్టుకున్న కనిష్కవర్ధన్ కూడా విద్యుదాఘాతానికి గురికాగా ఘటనలో వెంకటేశ్వర్లు పక్కకు పడిపోగా, బాలుడు కనిష్కవర్ధన్ తీవ్రంగా కరెంటు షాక్ గురై అక్కడిక్కడే మృతి చెందాడు. తండ్రీ కుమారులను జనరల్ ఆసుపత్రికి తరలించి పరీక్షించగా కనిష్కవర్ధన్ అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. వెంకటేశ్వర్లు ప్రాణాలతో బయటపడినట్లు తెలిపారు. విద్యుత్‌శాఖ పంచనామా వివరాలను సేకరించినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

## జగిత్యాల టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు

### జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హోళీ సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. సంబరాలలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గారిని మరియు అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్.లత గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, జిల్లా ఉద్యోగులకు మరియు ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ పండగను సంతోషంగా గడిపాలని, వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, రంగుల మయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, కలెక్టరేట్ ఏఓ షాదాబ్ హకీమ్, టిజిఓ జిల్లా అధ్యక్షులు కందుకూరి రవి బాబు, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, తహసీల్దార్ లు విశ్వంబర్, రామ్మోహన్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీఓ నాయకులు మహమూద్, రవిందర్, రాజేందర్, రవి కుమార్, సుగుణాకర్, మధుకర్, రాజేశం, హరి ప్రసాద్, శ్యామ్, మమత, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో ఘనంగా హోళీ సంబరాలు

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో పిల్లా పెద్ద యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హోళీ సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. సంబరాలలో భాగంగా తుంగూరు గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం పరిసరాలలో తుంగూరు గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కోలాటం దాండియా ఆడుతూ ఒకరిపై ఒకరి రంగులు చల్లుకుంటూ భగవంతుని చేస్తూ కోలాటం, పాటలతో నృత్యాలతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపి హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నపిల్లలకు రాధాకృష్ణ వేషాధారణలో రంగుల హోలీ ఆటలలో ముంచేత్తుతో చూడముచ్చటగా కనువిప్పుగా హోలీ పండుగ సంబరాలు జరిపారు. ఆలయ అర్చకులు మధు కుమార్ ఆచార్యులు ఆర్గానిక్ రంగులను అందరికీ అందుబాటులో ఉండేలాగా ఏర్పాటు చేసి పండగను సంతోషంగా గడిపాలని, వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, రంగులమయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు యువకులు పాత రమేష్, ఘర్షకుర్తి



రమేష్, శిపతి రమేష్, ఆడెపు నరసయ్య, ఆడెపు రమేష్, కందుకూరి లక్ష్మన్, ఉయ్యాల స్వామి, కంది భీమన్న, బండారి రవి,మల్లేష్ తిరుపతి ,చారి, జలంధర్ మరియు వివిధ గ్రామాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ హోలీ సమ్మేళనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ మరియు పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు ఘనంగా హులీ సమ్మేళనము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్‌కలెక్టర్ బి.ఎస్.లత ల ,ఆర్డీవో పి.మధుసూదన్ ,లను కలిసి వారికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ కార్యాలయం ఆవరణలో హులీ సమ్మే ళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక అంతరాలకు అతీతంగా వయో భేదం లేకుండా అందరూ కలిసి చేసుకునే సామూహిక వేడుక హులీ పండుగ అని అన్నారు. సాధారణ రోజుల్లో ఆర్థిక స్థాయిలు, హోదా ల వల్ల కలవని వారు కూడా కుల మతాల కతీతంగా హోలీ రోజున కలిసిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, సీనియర్ సిటీజేన్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్‌రావు, సత్య నారాయణ, పెన్షనర్స్, సీనియర్ సిటీజేన్స్ నాయకులు దేవేందర్ రావు, నారాయణ, కండ్లే గంగాధర్, దుబ్బేశం, పబ్బా శివా నందం, రాజ్ మోహన్, లక్ష్మీ నారాయణ, ఒజ్జల బుచ్చిరెడ్డి, సౌడాల కమలాకర్, వెల్ముల ప్రభాకర్ రావు, స్వామి, దేవా రెడ్డి, ఎం.డి.యాకూబ్, కస్తూరి శ్రీమంజరి, విజయ లక్ష్మి, జలజ, బైరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎ ఆధ్వర్యంలో వైద్యులు సేంద్రీయ రంగులతో హోలీ సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దరువు క్యాంపులో గల ఐఎంఏ భవనంలో శుక్రవారం వైద్యులు ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు .జగిత్యాల అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ కుమార్ మాట్లాడుతూ హోలీ అనేది హిరణ్యకశ్యపుడు పై నరసింహుడి విజయం ద్వారా చెడుపై మంచి యొక్క విజయాన్ని సూచిస్తుందని, హోలీ అనేది వసంతపు రాకను, హరినామ స్మరణను సూచిస్తుందని మరియు హోలీ పండుగ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకోవడం వల్ల స్నేహ బంధాలు, ప్రేమ సౌభాగ్యాలు వెలువరిస్తాయని మన పురాణాలు చెప్తాయని పేర్కొన్నారు.



## నేరాలు-దారుణాలు

### చెరువులో చేపల వేటకు వెళ్లి బాల వెంకన్న అనే యువకుడు మృతి

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 14*



స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్వినీ ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు. ఈరోజు రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు !! మత్స్యకారుడు బాధ వెంకన్న గారు నిన్న సాయంత్రం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు,వల చిక్కుకొని మరణించగా,వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ఆర్థిక సహాయం అందించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన.మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మరియు స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

*పర్వతగిరి, మార్చి 14, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బొల్లికుంట తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బాదావత్ చంద్రు, తండ్రి లేటుమిట్ట, 47సం. లంబాడ కూలి, ఎర్రకుంటా తండా, హట్యతండ ఫిర్యాదు మేరకు తన తల్లి మృతిరాలు బాదావత్ నేజి, భార్య లేట్ మీట్యా, 78సం. గురువారం సాయంత్రం ఆరుగంటల సమయంలో ఎస్సారెస్పీ కాలువలో బట్టలుకుదామని వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి కొట్టుకుపోయినది. శుక్రవారం ఉదయం 7:30గంటలకు బొల్లికుంట తండా నెక్కొండ మండలం ఎస్సారెస్పీ కెనాల్ కాలువలో పైకి తేలి కనిపించినది. ఫిర్యాదు కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఆమె చనిపోయి ఉన్నది. ఇట్టి విషయంపై పర్వతగిరి పోలీసు వారు కేసు నమోదు చేశారు.

### బ్రతుకుదెరువు కోసం వచ్చిన కుటుంబంలో విషాదఛాయలు

*సంగెం, మార్చి 14, ప్రభాతవార్త*

మండలంలో ఇలా హోలి సంబరాలు జరుపుకుంటుంటే బ్రతుకుదెరువు కోసం వచ్చిన ఓ కుటంబంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా టంగులూరు మండలం పాలేటిపాడు గ్రామానికి చెందిన కోయ బంగారు బాబు(34) వీరి కుటుంబం బతుకుదెరువు కోసం వరంగల్ జిల్లా సంగెం



మండల కేంద్రానికి వచ్చారు. వీరు తాపీ మేస్త్రీగా పనులు చేస్తూ ఉంటాడు. హోలి పండుగ రోజు సందర్భంగా మండల పరిధిలోని తిమ్మపురం గ్రామానికి బైకుపై వెళ్లి అక్కడ హోలి మామూళ్లు అడగడానికి వెళ్లి తిరిగి సంగెంకు బైకుపై వస్తున్న క్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న బోలేరో వాహనం బైకు కొట్టగా దీనితో బైకుపై కుర్చున్న ఇద్దరు క్రిందపడిపోగా తీవ్రగాయాలు కాగా ఈ సంఘటన సమాచారం అందుకున్న సంగెం పోలీసులు హుటాహుటీనా వచ్చి అంబులెన్స్‌లో తరలించే లోపే బంగారుబాబు మృతి చెందారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కూమర్తెలు ఉన్నారు. మరో వ్యక్తి ఎంజీఎంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. మండల కేంద్రంలో హోలి సంబరాలల్లో మునిగితెలుతున్న సందర్భంలో ఒక్కసారిగా బంగారు బాబు మృతితో కుటుంబ సభ్యుల రోదనలతో హోలి సంబరాల్లో విషాధఛాయాలు అలుముకున్నాయి. సంగెం ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# టిఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ కు ఎమ్మెల్యే సన్మానం.

శాయంపేట,మార్చి 14,( ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల




మధుసూదన్ ను శుక్రవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శాలువతో సన్మానించారు. ఈ మేరకు పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం వారి హక్కుల సాధనకై కృషి చేయాలని మధుసూదన్ కు సూచించారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ మండల ప్రజాక్షేత్రంలో గత కొంతకాలంగా పనిచేసిన అనుభవం ఉందని తన పద్మశాలి కుటుంబం కోసం అహర్నిశలు శ్రమిస్తునని పేర్కొన్నారు.

## పోలీస్, ప్రెస్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు.

**మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై జక్కుల పరమేష్.**

శాయంపేట, మార్చి 14, (ప్రభాతవార్త)

శాయంపేట పోలీస్,ప్రెస్ మిత్రులు కలిసి స్టేషన్ ప్రాంగణంలో హోలీ సంబరాలు ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ పక్రృతి సహజ సిద్ధమైన రంగులతోనే హోలీ వేడుక ప్రెస్ మిత్రుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అనంతరం మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు ఏఎస్ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామ్ నాయక్, రైటర్ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, చందు, సాంబమూర్తి, రంగు శ్రీధర్ ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీక.

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

.శాయంపేట,మార్చి14, (ప్రభాతవార్త)

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకని భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని మదీన మజీదులో ఎమ్మెల్యే గండ్ర సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



# హనుమకొండ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో హోలీ సంబరాలు

**ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు**

ప్రభాతవార్త సుబేదారి:

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తన క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు గౌరవనీయులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి స్వీట్స్ అందజేసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉద్యోగులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొని, శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెడుపై విజయమే హోలీ అర్థం అని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీప్రియ, పవిత్ర, శ్రీ లక్షి ్మ, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్య, నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.






# ఎక్సైజ్ కాలనీలో ఘనంగా హోలీ వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఉదయాన్నే స్నేహితులు బంధువులు ఒకే దగ్గర చేరి వివిధ రకాల రంగులతో ఒకరినొకరు ఆప్యాయంగా సంతోషాలతో వారి యొక్క జీవితం రంగులమయం కావాలని ఈ హోలీని ఘనంగా నిర్వహించుకున్నారు



# బోధగయ మహాబోధిని రక్షించుకుందాంబుద్ధ విహార్ బౌద్ధులచే నిర్వహించాలి

**అంబేద్కర్ యువజన యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య**

మార్చి 14, ప్రభాతవార్త బాలసముద్రం :

బోదగయమహాబోధి బుద్ధవిహార్ ను బౌద్ధులచే నిర్వహించాలని, బిటి ఆక్ట్ 1949 ని రద్దు చేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య డిమాండ్ చేశారు. బోధగయను రక్షి ంచి బుద్ధ విహార్ ను రక్షి ంచే పూర్తి బాధ్యత బౌద్ధ బిక్షువులకే ఇవ్వాలని బోధగయలో పోరాటం చేస్తున్న బౌద్ధ బిక్షి వులకు సంఘీభావంగా హనుమకొండ జిల్లా కేంద్రం, అంబేద్కర్ సెంటర్ గౌతమ బుద్ధ విగ్రహ ప్రాంగణం నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన నిరసన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్ధార్థుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందిన బుద్ధగయ లోని ప్రాంతంలో బౌద్ధ వ్యవహారాలను బీటీ యాక్ట్ 1949 ఏర్పాటు చేసుకొని బౌద్ధ సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఉన్నారని అందులో నలుగురు బ్రాహ్మణులు, నలుగురు బంతేలు, ఒక కలెక్టర్ సభ్యులుగా ఉండి బౌద్ధ వ్యవహారాన్ని కొనసాగిస్తున్న ప్రాంతంలో ప్రస్తుతం బ్రాహ్మణులే బౌద్ధ వ్యవహారాలను కొనసాగించాలని ఒక కుట్రపూరితంగా బంతేజీలకు ఇబ్బందులను కలిగిస్తున్నారని అన్నారు. జాతీయ సమైక్యతలో భాగంగా ఎవరి మతాన్ని వారు నిర్వహించుకోవడానికి స్వేచ్ఛను కల్పించాలని నిరసన ధర్నాలు చేస్తున్న బౌద్ధ భిక్షువులకు సంఘీభావంగా ప్రగతిశీల వాదులు, ప్రజా సంఘాల వారు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బుద్ధ గయను రక్షి ంచాలని వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లకు నివేధిం చనున్నట్లు తెలిపారు. ధర్నాను ఉద్దేశించి ఆదివాసి ఉద్యమ కారులు సోమ రామమూర్తి మాట్లాడుతూ లౌకిక భారతదేశంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వం ఉన్నప్పుడు, ప్రతి మతాన్ని గౌరవించినప్పుడే భారత రాజ్యాంగం వర్ధిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుట్ల రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు డాక్టర్ నవీన్, బిఎల్ఎఫ్ నాయకులు ఐతం నగేష్ పాల్గొన్నారు.




# ప్రపంచ గతిని మార్చిన కారల్ మార్క్స్

**సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రీ బిక్షపతి**

మార్చి 14, ప్రభాతవార్త బాలసముద్రం :

పీడిత తాడిత శ్రమజీవుల అండగా పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా ప్రపంచ గతిని మార్చిన మేధావి కారల్ మార్క్స్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. నిరంతర అధ్యయనం చేస్తూ దాదాపు 30 సంవత్సరాల పాటు దాస్ కాపిటల్ పెట్టుబడి గ్రంథాన్ని రచించి కార్మిక వర్గానికి అండగా కుటుంబంలో అనేక ఇబ్బందులు వచ్చినా పిల్లలు అనారోగ్యంతో చనిపోయినా కూడా దహన సంస్కాలకు డబ్బులు ఇవ్వలేని ఇంటి అద్ద చెల్లించలేని దేశాల నుంచి బహిష్కరించిన కూడా లండన్ లో తన జీవితాన్ని తుది శ్వాస విడిచిన వ్యక్తి కారల్ మార్క్స్ అన్నారు. ప్రపంచాన్ని అప్పటివరకు పలువురు మేధావులు పరిపరి విధాల అధ్యయనం చేసి భాషలు చెప్పినప్పటికీ కారాలు మార్క్స్ ఒక్కరే ప్రపంచాన్ని మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉన్నదని తెలియ చెప్పడమే కాకుండా ఆ ప్రపంచాన్ని మార్చడం కోసం ఆయుధాలను అందించిన గొప్ప వ్యక్తిని భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కారల్ మార్క్స్ 114 వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కారులు మార్క్స్ చిత్రపటానికి జిల్లా నాయకత్వం సమక్షంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అసమానతలతో కూడిన పెట్టుబడిదారీ సమాజాన్ని మార్చడం, సమ సమాజ సమాజాన్ని నడిపించడం, దోపిడి రహిత సమాజాన్ని నిర్మించడం కోసం కారుల మార్క్స్ జీవితాంతం కృషి చేశారని అన్నారు. ప్రపంచ మానవాళికి మార్క్సిజం మాత్రమే ప్రత్యామ్నాయ మార్గం అని, పెట్టుబడిదారీ విధానం లో దోపిడి సామాన్యమే అని, అతిథుడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల్లోకి రావడం తథ్యమని, వారికి ఆయుధమే మార్క్స్ అందించిన కమ్యూనిస్టు ప్రణాళిక అని బిక్షపతి గారు అన్నారు. మన సమాజం కోసం దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేయడమే మార్క్స్ కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నేదునూరి రాజమోళి, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్ నాయక్ , బత్తిని సదానందం, ఎదునూరి వెంకటర్నాజ, బొట్టు బిక్షపతి, కొట్టేపాక రవి, దామెర సుదర్శన్, కొండ నరసయ్య, ప్రవీణ్, భగ్గి రాజు పాల్గొన్నారు.



# పశువుల అక్రమ రవాణా,గంజాయి నిర్మూలన పై కఠిన చర్యలు

ములుగు డిఎస్పి ఎన్. రవీందర్

ములుగు, మార్చి 14, ప్రభాతవార్త : ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్. శబరిష్ ఉత్తర్వుల మేరకు ములుగు సబ్‌డివిజన్ లో పశువుల అక్రమ రవాణా కు మరియు గంజాయి నిర్మూలన కి అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 2024 సంవత్సరములో అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై ములుగు సబ్‌డివిజన్ లో 30 కేసులు నమోదు చేసి 296 పశువులను సంరక్షి ంచి గోశాలలకు తరలించడం జరిగింది. ఇట్టి 30 కేసులలో 85 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. కాగా ఈ సంవత్సరం అనగా 2025 లో జనవరి 1 నుండి నేటి వరకు అక్రమంగా పశువులను తరలిస్తున్న ఒక నేరస్థునిపై 1 కేసు నమోదు చేసి అట్టి (01) నేరస్తుడిని అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి 01 కేసులో 08 పశువులను సంరక్షి ంచి గోశాలలకు తరలించడం జరిగింది. గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించి ములుగు సబ్‌డివిజన్ లో 2024 సంవత్సరంలో మొత్తం 04 కేసులు నమోదు చేసి 1,09,242 విలువ కలిగిన 11.413 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది, ఇట్టి 04 కేసులలో మొత్తం 09 మంది నేరస్తులు పాల్గొనగా 06 మంది నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు. 2025 సంవత్సరం జనవరి నుండి నేటి వరకు 01 కేసు నమోదు చేసి 62,125 విలువ కలిగిన 2.485 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగిందని, ఇట్టి 01 కేసులో మొత్తం (03) ముగ్గురు నేరస్తులు పాల్గొనగా అట్టి (03) ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు




తరలించడం జరిగిందని తెలియజేశారు.గంజాయి రహిత సమాజం కోసం ములుగు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు, హై స్కూల్ స్థాయి నుండి డిగ్రీ కాలేజీ స్థాయి వరకు మరియు ములుగు సబ్ డివిజన్ లో అన్ని గ్రామాల వారీగా గంజాయి నిర్మూలన కోసం "యాంటీ డ్రగ్ వారియర్స్" పేరుతో ప్రత్యక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, వాటిని నిరంతరం పర్యవేక్షి ంచడం జరుగుతుంది.ములుగు సబ్‌డివిజన్ లో డీఎస్పీ స్థాయి నుండి శీ। స్థాయి వరకు అందరూ పోలీస్ అధికారులు ప్రభుత్వ, ప్రవేటు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో ఉన్న అధ్యాపకుల సహాయంతో అక్కడికి నేరుగా వెళ్లి గంజాయి నిర్మూలన పై విద్యార్థిని, విద్యార్థులలో అనేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము. గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా కోసము సబ్ డివిజన్ మరియు జిల్లా స్థాయిలో యువత కి వాలీబాల్ టోర్నమెంట్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుమారు రెండు వేల మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు.ములుగు సబ్ డివిజన్ పరిధిలో గంజాయి కేసులోఉన్నటువంటి పాత నేరస్థులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయడం జరిగింది, నిరంతరం వారిపై నిఘా పెంచడం జరుగుతుంది.ములుగు సబ్‌డివిజన్ లో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలతో అన్ని అనుమానిత ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిత్యం తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇటువంటి అనేక కార్య క్రమాలను నిర్వహించి గంజాయి నిర్మూలన కోసం ములుగు పోలీసు ఎనలేని కృషి చేస్తుంది అని తెలియజేయడం జరిగింది.ప్రజలకు హాని కలిగించే గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా గురించి ఎవరి వద్ద అయినా ఖచ్చితమైన సమాచారం ఉంటే పోలీస్ శాఖకు వెంటనే డయాల్ 100కి గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి గాని కాల్ చేసి సమాచారం తెలియజేయాలనీ ప్రజలను కోరుకుంటూ, అలాంటి నేరస్థులపై పోలీసులు తప్పకుండ కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరుగుతుంది. ములుగు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం సమర్థవంతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను శ్రీ గౌరవ ములుగు ఎస్పీ డా.శబరీష్ అభినందించడం జరిగింది.

# ములుగులో ఘనంగా హోలీ వేడుకలు

హోలీ శుభాకాంక్షలు తెలిపిన

ముంజల బిక్షపతి గౌడ్

**ములుగు, మార్చి 14, ప్రభాతవార్త :** హోలీ పండుగ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అల్లం అప్పయ్య మరియు ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు గారు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మరియు జర్నలిస్టులు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ములుగు జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి డీజే సాంగ్స్ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలు వేడుకలు ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగినది అని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ హోలీ వేడుకలు ములుగు జిల్లా ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న మీ ముంజాల బిక్షపతి గౌడ్ ములుగు జిల్లా మంత్రివర్యులు సీతక్క గారికి ములుగు జిల్లా కలెక్టర్ గారికి ములుగు జిల్లా ఎస్పీ గారికి హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హోలీ సందర్భంగా ముంజల మాట్లాడుతూ హోలీ వేడుకలు జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా జరిగినాయి ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ హోలీ పండుగను సాంప్రదాయ నడుమ ఘనంగా జరుపుకున్నారు ప్రకృతి సహజ సిద్ధమైన రంగుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ తెలిపారు అందరినీ ఒకచోటకు చేర్చి ములుగు జిల్లా ప్రజలందరి లో సంతోషం నింపాలని అందరి



జీవితాల్లో వెలుగు నింపాలని ముంజాల అన్నారు హోలీ పండుగను భారతదేశంలోనే కాకుండా నేపాల్ బంగ్లాదేశ్ ఇతర దేశాలలో కూడా పెద్ద ఎత్తున వైభవంగా హోలీ పండుగను ఘనంగా జరుపుకుంటారని హోలీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయన అన్నారు ఈరోజు జరిగిన హోలీ వేడుకల్లో నాయకులు నాయకపోడు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోయిల మహేష్ టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరం రవికాంత్ మంకిడి రవి ఉపాధ్యాయ సంఘం జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు మధు సుదన్ తెలంగాణ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు బాబురావు గారు ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరం రవికాంత్ జర్నలిస్టు సంఘ నాయకులు భూక్య సునీల్ గుండ్ల రాజు గాదం దేవేందర్ కుమార్ పాండ్యా ఉపాధ్యాయ సంఘం ములుగు జిల్లా నాయకులు బాణాల సుధాకర్ ప్రజాసేన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ సీతక్క పిఏ లక్కీ బొమ్మ కంటి రమేష్ విశ్వబ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా ఎల్కతుర్తి రాజన్న ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు అశోక్ మాజీ ఎంపిటిసి తిరుపతిరెడ్డి ఉపాధ్యాయ బీ సంఘం నాయకులు రహీముద్దీన్ తదితరుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో డీజే పాటలతో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

### అడ్వకేట్ వినయ్ అన్న ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

ములుగు, మార్చి 14, ప్రభాతవార్త :



ములుగు జిల్లా బారసోసియేషన్ అధ్యక్షులు మసరజని వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కోర్టులో పనిచేసే న్యాయ వాదులందరూ రంగులను ఒకరిపై ఒకరు చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మసరగాని వినయ్ కుమార్, బానోతు స్వామి దాసు తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

### కళ్యాణంలో పాల్గొన్న అచ్యుతరావు దంపతులు

మరిపెడ,మార్చి14,ప్రభాతవార్త:



మరిపెడ మండలంలోని ఉల్లెపల్లి శివారు భూక్యతండా సమీపంలో శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి కళ్యాణమహోత్సవాన్ని మండలంలోని ఎల్లారి గూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు, ఏ వన్ కాంట్రాక్టర్ అచ్యుతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు వేసి మామిడి తోరణాలు ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యం కల్పించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.

0402 రైటప్: హోలి ఆడుతున్న దృశ్యం

### మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త



హోలీ పర్వదిన వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకను పురష్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో యువతి యువకులు మహిళలు,విద్యార్థులు అనే వయో భేదం లేకుండా ప్రజలు సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు.సంప్రదాయబద్దంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతకుముందు గురువారం రాత్రి పలు గ్రామాల్లో కామదహనం నిర్వహించారు.అలాగే ఎలాంటి ఘటనలు జరగకుండా ఎస్సై రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

మండల కేంద్రంలో, చల్వాయి పసర, చౌరస్తాలో హోలీ వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాలలో ఉదయం నుండి చిన్నారులు, యువకులు,రంగులు మునిగితేలారు. యువకులందరూ ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ కుల మతాలకతీతంగా అంగరంగ వైభవంగా హోలీ పండుగ సంబరాలు చేసుకున్నారు. మండల పరిధిలో ఉన్న విద్యుత్ శాఖ సిబ్బంది,పసర పోలీస్ స్టేషన్ ఫ్రెండ్లీ పోలీస్ బృందం, మండల రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో , చిన్ననాటి మిత్రులకి, తమ స్నేహితులు, రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హోలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనంద తన్మయత్వం చెందారు. చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పసర లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచంద్రయ్య మాట్లాడుతూ, హోలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని, హోలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అన్నారు. ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి



జరుపుకుంటున్నారంటూ, హిందు పురాణాల ప్రకారం హోలీ అనగా అగ్నితో పునీతమైనదంటూ మనలోని చెడు కోరికలను దహింప చేసుకొని, సమాజ హితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింప జేసుకోవాలంటూ, అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పండుగ ప్రాముఖ్యతను తన మిత్ర బృందానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ బృందం, పసర పోలీస్ బృందం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ప్రజాప్రతినిధులు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం..

### అడ్డుకున్న పోలీసులు..



**ఏటూరునాగారం రూరల్,మార్చి 14, ప్రభాతవార్త :** ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ప్రజల తరఫున శాసనసభలో బీఆర్ఎస్ ఉంటే, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతో బీఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్, కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా, రేవంత్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ



ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో ఈరోజు ఏటూరు నాగారం మండల కేంద్రంలో గల తెలంగాణ తల్లి విగ్రహం ముందు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల బీఆర్ఎస్ పార్టీ పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ బాబు, ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, జాడి బోజారావు, వాళ్ల రామకృష్ణ, ఈసం రామ్మూర్తి, గండేపెల్లి నర్సయ్య, ఎండి వలిబాబా, వావిలాల పోషాలు, మెరుగు వెంకటేశ్వర్లు, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరాములు, గార ఆనంద్, గార రమేష్, బాసాని శేఖర్, వావిలాల కిషోర్, బట్టు రమేష్, మాదరి రామయ్య, కొండాయి చిన్ని, వావిలాల ముత్తయ్య, రాంబాబు రామ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంబరాల హోళీ,,,, సంతోషానిచ్చినదోయి!!

### తాడ్వాయిలో హోలీ ఆడిన యువ కులు, మండలంలో హోళీపండుగ సంబరాలు. చిన్నపిల్లలు సైతం రంగులు పోసుకుంటూ హోళీ ఆడె.

**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి14)** జాతీయపండగ అయిన హోలిని తాడ్వాయి మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తాడ్వాయి, ఇందిరానగర్, నర్సింగాపురం పై తాడ్వాయి,ఎస్టీకాలని వాసులు యువకులు, కాంగ్రేసు, నాయకులు పెద్ద ఎత్తున రంగులు చల్లుకుంటూ హోలీ ఆడారు. ఆడ,మగ వ్యాపారవర్గాలు, కూలీలు, గ్రామపంచాయితీ సిబ్బందీ వాడ వాడలా తిరుగుతూ రంగులు చల్లుతూ సంబరాలు చేశారు, హోళీ సంబరాలు చేసి రంగులు ఆడినవాల్లు అంతా తాడ్వాయి సమీపంలోని జిన్నెల చెరువు, బోర్లకింద పవిత్రస్నానాలు చేశారు. బొల్లుదేవెందర్,ఇర్పసునీల్ దొర ,పాక



సాంబయ్య, పాకరాజెందర్ దుకాణంరమేష్, జి కె టైలర్, సిద్దిరెడ్డి, రంగనబోయిన జగన్, ఆలేటిజైపాల్ రెడ్డి, యువకులు గంటసాయిరెడ్డి, పాకదేవెందర్ బొల్లు సాయి, బంగారు సాంబయ్య, ఇర్పజగన్, బండారు రాంమ్మూర్తి, దుకాణంఅజ్జు, హోలీలో పాల్గొన్నారు. జి పి సిబ్బంది, ఎస్సి కాలనీమహిళలు, కాటాపురంలో హోళీపండు!! మండలంలోని కాటాపురం,క్రాస్ రోడ్ ఐలాపురం, ఎస్సీకాలనీ వాసులు హోళీపండుగను ఘనంగా నిర్వహించారు. దిడ్డిమొహన్ రావు అద్వర్యంలో తడకహరీష్, పుల్లూరిరాజు దానుకనర్సింగరావు, బందెలతిరుపతి, తదితరులు, యువకులు హోలినిజరుపుకున్నారు.

## జాతరకు తరలిన ప్రభా బండ్లు

**చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల నుండి ప్రభా బండ్లు భారీ ఎత్తున తరలివెళ్లాయి.హోలి పర్వదినాన్ని పురష్కరించుకొని గీసుగొండ మండలం కొమ్మాలలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర జరగనుంది.ఇందుకోసం మండలంలోని వివిధ గ్రామాల నుండి అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభా బండ్లు సిద్దమయ్యాయి.జెండాలు పట్టుకొని కార్యకర్తల నినాదాలతో ముందుగా పూజలు నిర్వహించారు.ఈ మేరకు ఖాదర్‌పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, మాజీ ఎంపిపి కేతిరి వీరారెడ్డి,కూస వెంకట్ రెడ్డి, ఉప్పుల దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్లు ఆధ్వర్యంలో ప్రభా బండ్లు తరలివెళ్లాయి.ఇందు కోసం కార్యకర్తల అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.అలాగే మండలంలోని కోనాపురం గ్రామంలో గల లక్ష్మీ నరసింహస్వామి జాతరకు ప్రభాబండ్లు తరలివెళ్లాయి.






## వైద్యశాల లలో పరికరాల పంపిణీ

### స్వచ్ఛంద సంస్థ సమారిటర్న్ ఫర్ ద నేషన్.



**ఏటూరునాగారం రూరల్,మార్చి 14, ప్రభాత వార్త :** హుండాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ 2024 2025 ద్వారా సమారిటర్న్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో 27 లక్షలు విలువ చేసేన వైద్య పరికరాలు హాస్పిటల్ కేర్ సామాగ్రిని 14 మార్చి 2025 న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వెంకటాపురం మరియు ఏటురు నాగారంలో సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ నేతృత్వంలో అందించారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థ అధినేత రామకుమార్ హ్యుండై సిఎస్ఆర్ టీం సభ్యులు శ్రీకాంత్, సచిన్ పాల్గొన్నారు.హుండాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి మరియు సమారిటర్న్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ వారికి, రెండు హాస్పిటల్స్ తరఫున అలాగే ఇక్కడున్న గిరిజన సమూహాల తరఫున సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

### చెట్టును డికొట్టిన బైకు చొప్పాల జాతరకు వెల్లివస్తు ప్రమాదం.

**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి14)** రోడ్డుప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన సంఘటన చోటుచెసుకుంది. మండలంలోని నర్సాపురం సమీపంలో ఈదుర్ఘటనజరిగింది, గ్రామస్తుల కథనం ప్రకారంగా వంగ్ేపటవండ్లం లొబాన్నగూడెంకు చెందిన ఇద్దరు యువకులు దోమెధకు చెందిన మరొకరు బైకుపైబయలు దేరారు. రంగాపురం సమీపంలోని చోప్పాల ముసలమ్మ జాతరకు వెల్లుతున్నారు. రాత్రిసమయంలో బైకు అదుపు తప్పిచెట్టును



డికొట్టింది.యువకుడు ఆక్కడిక్కడె మృతిచెందిండు,మరొక ఇద్దరికి తీవ్రంగా గాయపడ్డారు. మంగపేటమండలం బాలన్నగూడెంకు చెందినవాడని తెలసింది. గాయపడిన క్షేతగాత్రులను అంబులేన్స్ లో ములుగుకు తరలించారు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. బాలన్నగూడెంతో పాటు దోమెడలో గాయపడిన కుటుంబికులు ఆందోళన చెందారు.

# ప్రారంభమైన ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## గుట్టను చేరుకున్న అమ్మవారి, స్వామివారి ప్రతిమలు,ఐదు రోజులపాటు జరగనున్న జాతర

*హసన్ పర్తి, మార్చి 14, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టుగుట్ట సమీపంలో జరగనున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ప్రారంభమైనాయి. హసన్ పర్తి గ్రామంలోని శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి స్వామి వారి రథము, భీమారంలోని దేవాలయం నుంచి అమ్మవారి రతము, బయలుదేరి శుక్రవారం సాయంత్రం 8 గంటలకు ఎర్రగట్టుగుట్ట ఆలయానికి చేరుకోవడంతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. ఐదు రోజులపాటు జరగనున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతరలో, వరంగల్ ఉమ్మడి జిల్లా నుండే కాకుండా, కరీంనగర్, హైదరాబాద్, ఖమ్మం తదితర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుంటారు. అనేక వందల ఏళ్ల క్రితం నుంచి జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి స్వయంభుగా నేలవడంతో స్వామివారు భక్తుల కోరికలు తీరుస్తాడ నే నమ్మకం ఉంది. 14వ తేదీ శుక్రవారం రాత్రి పెద్దారత చక్రాలతో భక్తులు ప్రదర్శనలు చేసి,స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తారు. 15వ తేదీ శనివారం మేకలు, గొర్రెలతో కూడిన చిన్న రథచక్రాలను గజ స్థంభం చుట్టూ తిప్పి, స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. 16వ తేదీ ఆదివారం విశేష పూజ, కుంకుమార్చన, హారతి, ప్రసాద వినియోగం కార్యక్రమాలను నిర్వహిస్తారు. 17వ తేదీ సోమవారం స్వామివారికి క్షీ రాభిషేకం, అర్చనలు నిర్వహిస్తారని ఆలయ కార్యనిర్వాహకుడు వెంకట్రావు తెలిపాడు. 18 తేదీ మంగళవారం రోజున ఉత్సవమూర్తుల ప్రతిమలు ఆయా గ్రామాలకు చేరడంతో జాతర ముగుస్తుందని ఆయన పేర్కొన్నాడు.

జాతరలో వివిధ ఆలయాలు……

శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతరలో ప్రధానంగా ఆంజనేయస్వామి ఆలయము భక్తులను విపరీతంగా ఆకర్షిస్తుంది, స్వామివారిని దర్శించుకున్న వారు వెంటనే ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకొని మొక్కలు చెల్లించుకుంటారు. అనంతరం సమీపంలో ఉన్న శివాలయానికి చేరుకొని ఆ ఆదిదేవునికి పూజలు నిర్వహించే తమ కోరికలను విన్నవించుకుంటారు. స్వామి వారి ఆలయానికి భాగంలో, ఆంజనేయ స్వామికి ఎదురుగా ఉన్న నవ విగ్రహాల ను చేరుకొని భక్తులు తమ దోషాలను పోగొట్టాలని విగ్రహ ప్రదర్శన చేస్తారు. వేలాదిమంది భక్తులు గుట్ట అగ్రభాగాన ఉన్న స్వామివారిని దర్శించుకుని, గండ దీపంలో నూనె పోయడం ద్వారా తమ పాపాలు తొలగిపోతాయని నమ్ముతారు.

పోలీసు బందోబస్తు…….

జాతరలో ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురు కాకుండా స్థానిక పోలీసులు తగిన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు కేయూ పోలీస్ స్టేషన్ సిఐ సుంకరి రవికుమార్ తెలిపాడు. భక్తుల సైతం వాహనాలను జాతర లోనికి తీసుకెళ్లకుండా పోలీసులకు సహకరించాలని ఆయన కోరాడు.

మెడికల్ క్యాంపు…..

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు భక్తులకు అందుబాటులో ఉండే విధంగా మెడికల్ క్యాంప్ ని ఏర్పాటు చేసినట్లు పిహెచ్ సి బాధ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన డాక్టర్స్ అందుబాటులో ఉంటారని, ప్రాథమిక చికిత్స నిర్వహించే, అవసరమైతే నగరంలోని వివిధ హాస్పిటల్స్ కి పంపడం జరుగుతుందని వారు తెలిపారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము…..

ఈవో వెంకట్రావు.శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతరకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినామని ఆలయ కార్యనిర్వాహకుడు వెంకట్రావు తెలిపాడు. జాతర ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది, నీటి సదుపాయాలు, ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపాడు. పిల్లలు, పెద్దలు ఉల్లాసం పొందడం కోసం ఆలయ ప్రాంగణంలో కల ఆట వస్తువులను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపాడు. ప్రతిభక్తుడు స్వామి వారిని దర్శించుకుని,వారి మొక్కలను చెల్లించుకొని, స్వామివారి కృపను పొందాలని ఆయన కోరాడు.



# సంగెం మండలంలో అంబరాన్ని అంటిన హోలి సంబరాలు

*సంగెం, మార్చి 14, ప్రభాతవార్త*

హోలి పౌర్ణమి పర్వదినమును పురష్కరించుకొని సంగెం మండలం కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో చిన్నారుల నుండి పెద్దవారు ప్రజాప్రతినిధులు మహిళా గృహిణీలు ఎన్నాడూ లేనంతగా ఈ



సంవత్సరం సంగెం మండలంలో హోలి సంబరాలలో భాగంగా శారీరానికి హానీ కలిగించని వివిధ రకాల రంగులు చల్లుకుంటూ వదినమరదండ్లు, బావబావమరిదిలు ఇలా వరుసలు ఉన్నవారు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు రంగులు చల్లుకుంటూ హోలి కేరింతలతో గ్రామ విధుల్లో ఒకరికిఒకరు రంగులు చల్లుకుంటూ,రంగురంగుల హోలి వదినమరదండ్లు హోలి ఆడుకుంటూ మహిళలు పాటలతో ఆనందకేరింతలతో హోలి సంబరాలు అంబరాన్ని అంటేలా జరుపుకు న్నారు.బావబావమరిదిలు ఇక బారుషాపుల్లోనూ, వైన్‌షాపుల్లోనూ, తాటివనంలోనూ మునిగితెలుతూ సంబరాలు జరుపుకున్నారు.

# హనుమకొండ లో అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగిన హోలీ సంబరాలు

## హోలీ సంబరాలలో పాల్గొన్న రాకేష్ రెడ్డి

*మార్చి 14, ప్రభాతవార్త బాలసముద్రం :*

హనుమకొండలో అత్యంత ఉత్సాహ భరితంగా హోలీ సంబరాలు జరిగాయి, నగరంలోని అనేక ప్రాంతాల్లో గురువారం రాత్రి హోలీ మంటల తో హోలీ పండుగ ను భక్తి శ్రద్ధలతో అత్యంత ఉత్సాహ భరితంగా ప్రజలు జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ హనుమకొండలోని కొన్ని ప్రాంతాలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి హోలీ ఉత్సవాల్లో స్థానికులతో కలిసి పాల్గొనడం జరిగింది. ప్రముఖ తెలుగు యాంకర్ పల్లె రాములు, పరిశుద్ధ కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది, స్థానిక సభ్యులందరితో కలిసి డప్పులు, వాయిద్యాలతో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు రాకేష్ రెడ్డి మాట్లాడుతూఓరుగల్లు లో హోలీ సంబరాలకు నెలవు, ఇక్కడ ఉమ్మడి జిల్లాలో కొమ్మల, కొరివి, కోటంచ లో హోలీ కోలాహలంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతుందని అన్నారు.వసంత గమనంలో వచ్చే హోలీ రంగుల రంగోలి తెచ్చి ప్రజలందరినీ కోలాహలంతో నింపిందని అన్నారు.అన్ని రంగులు కలిసి అందమైన హోలీ అయినట్టు సమాజంలో అందరూ కలిసి మెలసి అనందనగా గడపాలని ఆకాంక్ష.ప్రకృతితో పెనవేసుకున్న ఈ రంగుల రంగోలి అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటూ అందరికీ హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.





# గ్రూప్ - 2,3 లో కొలువులు సాధించిన విశ్వ సారధి

*వీణవంక, ప్రభాత వార్త:*

ఇటీవల గ్రూప్ – 4 స్టేట్ ర్యాంక్ 218వ సాధించి జూనియర్ సిసిఎల్ఏ విభాగంలో అసిస్టెంట్ (రెవిన్యూ) ఉద్యోగం సాధించి అందరిని హౌరా అనిపించాడు విశ్వ సారధి. అదే విధంగా నిన్న, మొన్న ప్రకటించిన గ్రూప్ – 2,3 లో 566, 205 ర్యాంకులు సాధించి వీణవంక మండల నర్సింగాపూర్ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచాడు. విశ్వ సారధి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. కాగా విశ్వ సారథి ఒకటి నుంచి ఆరవ తరగతి వరకు వీణవంకలోని శిశు మందిర్ స్కూల్ లో, 7 నుంచి పదవ తరగతి జమ్మికుంట లోని కాకతీయ హైస్కూల్ లో, ఇంటర్ హైదరాబాద్ లోని నారాయణ జూనియర్ కాలేజీలో పూర్తి చేసి ఉద్యోగ సాధనలో నిమగ్నమయ్యాడు.

# కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

గ్రూప్ – 1,2,3 ఉద్యోగ ఫలితాలలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో హుజురాబాద్ లో జరుగుతున్న నిరసన దీక్షలు శుక్రవారంకు మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతారని ప్రచారం జరుగుతుంటే బిల్లు రాక ముందే హడావుడిగా ఉద్యోగ ఫలితాలు ప్రకటించడం మాదిగలను వర్గీకరణ ఫలాలకు దూరం చేయడమే అవుతుందని, దీనిని సమాజం మొత్తం గమనించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మాటను నిలబెట్టుకొని వర్గీకరణను అమలు చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని, లేకుంటే మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. ఈ దీక్షలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, జనతాదళ్ (సెక్యులర్) పార్టీ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరు వాసు, మారేపల్లి శ్రీనివాస్, బొరగాల రాజ్ కుమార్, శనిగరం భాస్కర్, మేకల మొగిలయ్య, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్, అరికిళ్ల ఐలయ్య, మారుముళ్ళ కిరణ్ పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,హనుమకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య ఐఏఎస్,వరంగల్ కలెక్టర్ శ్రీమతి సత్యశరదా లను కలిసి పుష్పగుచ్చం అందచేసి హోలీ శుభకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు జిల్లాలోని ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మి ప్రసాద్,జిల్లా నేతలు శ్రీనివాస్,సురేష్,రాజేష్ ఖన్నా,రాజీవ్,అనూప్,పృథ్వి,రాజేశ్వర్ రెడ్డి,పైడి రాజు, రామంజనేయులు,హరినాథ్,శివ,వెంకట్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇక లేనట్టే కొయ్యకు వేసి చల్లబడ్డా కద్దర్ చొక్కాలు.

## కుర్చికోసం కొట్లాడే సర్పంచులు ఎంపీటీసీలు.....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

సర్పంచుల ఎలక్షన్ ఇప్పట్లో లేనట్టే అని ఇంకెప్పుడు అని ఎదురు చూసి సర్పంచులకు పోటీ చేసే అభ్యర్థులు ఖద్దరు చోక్కలను దులిపి కొయ్యకు వేసి ఉన్నట్లు కనిపిస్తుంది ఫిబ్రవరి మార్చి లో ఎంపీటీసీ సర్పంచ్ ఎలక్షన్ ఉంటాయని అనుకున్న యువత తీరా మార్చిలో కూడా లేనట్టే అని నిరాశతోఉన్నారు ...కాలయాపనతో ఎవ్వరికీ నష్టం......రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ల ఎంపీటీసీల జెడ్పిటిసిల ఎన్నికల విషయాన్ని కాలయాపన చేస్తున్న క్రమంలో గ్రామాలలో సర్పంచుల పదవులకు పోటీలో జోస్ లో ఉన్న యువకులు కద్దర్ చొక్కాలను వేసుకొని మార్చిలో ఉంటాయని పక్క సమాచారం ఉన్నప్పటికీ మార్చిలో కూడా ఎలక్షన్ లేకపోవడంతో చుక్కాలను కొయ్యకు తగిలించి నిరాశతో ఉన్నారు ఇలాంటి ఘటనలు గ్రామాలలోకనిపిస్తున్నాయి..... సర్పంచ్ల పదవులు ముగియడంతో వారి స్థానంలో స్పెషలాఫీసర్లను ఏర్పాటు చేయగా గ్రామీణ ప్రాంత ప్రజలు సానిటేషన్ . మంచినీటి సౌకర్యాలు గ్రామ సభలో అభివృద్ధి పథకాలకు కొన్ని ఇబ్బందుల కు గురై అవుతున్న క్రమములో గ్రామాలకు కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్ల. బాస్ గా ఉండి వ్యవహరించడం పై ప్రజలు నిరాశతో ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి బాటలో వేయగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఫిబ్రవరి మార్చి లో సర్పంచు ఎంపీటీసీల ఎన్నికలను ఏర్పాటు చేస్తామన్న ప్రక్రియను మళ్లీ వెనక్కి తీసుకోవడం వాయిదా పడడంతో గ్రామీణ ప్రాంత వాసులు నిరాశ చెందారు. జోస్ మీద ఉన్న యువకులు ఎప్పుడు ఎప్పుడు సర్పంచుల ఎలక్షన్ వస్తే పోటీలోఉంటామన్న ఆశ నిరాశ కు లోనవుతున్న క్రమంలో వాయిదా పడిన సర్పంచుల ఎంపిటిసిల ఎలక్షన్ తిరిగి మళ్లీ ఎప్పుడు ప్రకటిస్తారో అని ఎదురుచూస్తున్నారు తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో సజావుగా సాగిన ప్రభుత్వంలో కొన్ని ఒ డుగుదోడుకుల కారణాలవల్ల ప్రజలు ఓటర్లు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పక్కన బెట్టి నేషనల్ కాంగ్రెస్ పార్టీ కి జై కొట్టి కాంగ్రెస్ కి ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వంన్ని.గద్దెనెక్కిచ్చారు పలు సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలక్షన్ ముందు మాట ఇచ్చిన ప్రకారం ఓటర్ మహర్షిలు సానుకూలంగా స్పందించి ఓట్లు వేయగా కొన్ని సంక్షేమ పథకాలు ఏర్పాటు. సేసి కొన్ని చేయ్యక పోవడం పై ప్రజలు నిరాశతో ఉన్నట్లు గ్రామీణ ప్రాంత వాసులు తెలియజేస్తున్నారు. అదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సులో ప్రయాణం.. రుణమాఫీ. ఫ్రీ గ్యాస్ ఫ్రీ పవర్ సప్లై లాంటి సంక్షేమ పథకాలను ప్రజల ముందు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా మొన్న జరిగిన ఎమ్మెల్సీ విద్యావంతుల ఎలక్షన్లలో కాంగ్రెస్ గెలుపు నుండి తప్పించారు కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కి విద్యావంతులు ఓటు వేయడం పై విశ్లేషకులు రాబోయే రోజుల్లో పరిణామాలు ఏ విధంగా ఉంటాయో ఊహించ వచ్చని విద్యావంతులు తెలియజేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచుల పదవి ముగియడం నెల రెండు నెలల్లో ఎన్నికలను ఏర్పాటు చేయాల్సింది పోయి సర్పంచుల ఎలక్షన్ ఏర్పాటు చేయ క పోవడంపై ప్రజలు ఓటర్లు తీవ్ర అసంతృప్తిలో కనిపిస్తున్నారు.. గ్రామాలలో స్పెషలాఫీసర్ల పైననే దృష్టి.ని సారించిగ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి దృష్టిని సారించక గ్రామ కార్యదర్శి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ చేసినప్పటికి ఎంత అభివృద్ధి చేసినా సూన్యమే అన్నట్లు గా వ్యవహార శైలి నీ చూస్తూ సర్పంచులు ఉంటేనే గ్రామీణ ప్రాంత ప్రజలకు సంతృప్తి ఇదే తరుణంలో సర్పంచుల ఎలక్షన్లను నిరక్ష ్యం చేయకుండా ప్రభుత్వం తొందరగా సర్పంచుల ఎంపీటీసీల ఎలక్షన్ ప్రక్రియ మొదలుపెట్టి సమస్యల వలయంలో మేల్కోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ ప్రాంతాలకు ఎంత అభివృద్ధి చేసిన గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు ఇతర సభ్యులు గ్రామ ప్రాంత ప్రజలకు ఈ పదవులు అనేటివి గ్రామాలకు విలువ నిచ్చే పదవులు వారు లేకపోతే గ్రామానికి అందం ఉండదు అని ఓటర్లు భావిస్తున్నారు





## హోలీ పండుగ వేళ...

### తీన్మార్ స్టెప్పులతో దద్దరిల్లిన కమిషనరేట్ కార్యాలయం

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

శుక్రవారం హోలీ పండుగ పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అధికారులు, సిబ్బంది తీన్మార్ స్టెప్పులతో సందడి చేసారు. హోలీ పండుగను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం పోలీస్ కమిషనరేట్ కార్యాలయముకు చేరుకున్న అధికారులు సిబ్బంది ముందుగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌కు అధికారులు, సిబ్బంది రంగులు పూయడంతో ప్రారంభమైన హోలీ సంబురాల్లో సిపితో పాటు డిసిపి, ట్రైనీ ఐపిస్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరిచి బ్యాండ్ వాయిద్యాల నడుమ తీన్మార్ స్టెప్పులతో హోలీ సంబురాల్లో మునిగితేలారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్‌తో ఇతర పోలీసులు సైతం బ్యాండ్ వాయిస్తూ పోలీసులత్లో జోష్‌ని నింపడంతో అధికారులు, సిబ్బంది ఉత్సహంగా స్టెప్పులు వేస్తూ పరస్పరం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుపోవడంతో పాటు పోలీస్ కమిషనర్‌ను అధికారులు సిబ్బంది వారి భుజాలపై ఎత్తికొని పోలీసులు నృత్యాలతో కేరింతలు కొట్టారు. పండుగ వేళ పోలీస్ కమిషనర్ విధులు పోలీస్ సిబ్బందికి రంగులు రాసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మీడియా ప్రతి నిధులు, సిబ్బంది సైతం పోలీసులతో కలిసి హోలీ సంబురాల్లో పాల్గోని డీజే టిల్లు పాటలకు చిందేసారు.ఈ కార్యక్రమములో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ మనన్‌భట్, అదనపు డిసిపి సురేష్‌కుమార్‌తో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.పోలీస్ కమిషనర్‌తో హోలీ సంబురాలు పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేహోలీ సంబురాల సందర్బంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పోలీస్ కమిషనరేట్‌కు చేరుకోని పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పరస్పర ఇరువురు రంగులు పూసుకొని పండుగశుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే పోలీస్ కమిషనర్ తీన్మార్ స్టేప్పులు వేసారు. పశ్చిమ ఎమ్మెల్యే వెంట మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ.వి శ్రీనివాస్ వున్నారు.



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణను దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ శుక్రవారం 4 వ వారం మేకల రాజిరెడ్డి స్మారకార్థం వారి సతీమణి మేకల ప్రమీల అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంబు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసి రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆలయంలో ప్లాస్టిక్ రహితంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రయత్నం చేస్తూ పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని వాడకుండా మోదుగు ఇస్తార్లలో భోజనం వడ్డిస్తున్నామని తెలియజేశారు. ఈ మంచి కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా భక్తులు పైన ఉండాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## హోలీ సంబరాల్లో యువత సజావుగా సాగిన పండుగ....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం జరిగిన హోలి సంబరాల్లో భాగంగా యువతీ యువకులు పెద్దలు హోలి సంబరాల్లో మునిగి తేలారు



వివిధ రకాల కలర్లతో అడుకొని సంబరాలు చేసుకున్నారు కుటుంబ సభ్యులు యువతీ యువకులు ఆటో డ్రైవర్లు వివిధ పార్టీ నాయకులు పెద్దలు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పోలీస్ అధికారులు సిబ్బంది జర్నలిస్టులు పిల్లలు వృద్ధులు సంబరాలు చేసుకొని ఘనంగా నిర్వహి ంచారు మండలంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ముందు జాగ్రత్తగా సజావుగా జరుపుకున్నాట్లు వారు తెలిపారు......

## జాతీయ సమైక్యత భావానికి చిహ్నం హోలీ

**వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారకలెక్టర్ కు హోలీ శుభాకాంక్షలు**

**తెలిపిన ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నేతలు**

**వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా కలెక్టర్ కూతురు శ్రీయాన్షి**

వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 14 ప్రభాతవార్త :

హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ ఒకటని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. తాను మొదటిసారి వరంగల్ లో హోలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన కుటుంబ సభ్యుల సమేతంగా హోలీ వేడుకల్లో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పలు శాఖల జిల్లా అధికారులు, టిజిఓ, టిఎన్జి ఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసి శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలను ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయినీ రాజేందర్ రెడ్డి,గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ వి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి హోలీ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన రంగులను వినియోగించినందుకు అభినందించారు. హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ ఒకటని అన్నారు. తాను మొదటిసారి వరంగల్ లో హోలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పే ర్కొ న్నారు. హోలీ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షి ంచారు. ఈ వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్షి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్షి అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం వేడుకలకు మరింత రంగుల ద్దింది. కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, టీజీవో, టి ఎన్ జి ఓ స్ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉల్లాసంగా జరుపుకున్నారు. జెడ్పి సీఈ ఓ రామీరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మత్స శాఖ అధికా రి నాగమణి, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్రావు, రాష్ట్ర కార్యదర్శి కిరణ్మయి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, ఎన్జి ఓస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, హేమ నాయక్, సదానందం, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా హోళీ సంబరాలు

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం



**జనగామ టౌన్, మార్చి14 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణాల్లో వాడవాడన హోళీ సంబరాలను చిన్నాపెద్దా తారతమ్య బేధాలు లేకుండా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. శుక్రవారం వేకువజామునుంచే చిన్నారులు యువతీ యువకులు వివిధ రకాలైన రంగులను చల్లుకుంటూ ఉత్సాహంగా హోళీ సంబరాలను నిర్వహించుకున్నారు. హోళీ రోజు మనమంతా చల్లుకునేది కేవలం రంగులు మాత్రమే కాదని, అనురాగం, ఆప్యాయతలు కలగలిపిన పన్నీటి జల్లులని, ఇంద్ర ధనస్సులోని రంగులవలె మీ జీవితాలు ప్రకాశవంతంగా ఉండాలని, ఈ రంగుల హేలీ హోళీ పండుగ జీవితాలను మరింత అందంగా మార్చాలని కోరుకుంటూ ఒకరినొకరు రంగులు చల్లుకున్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తోపాటు ఎస్ఐలు చెన్నకేశవులు, రాజేష్‌నాయక్, హమీద్ లతోపాటు ఇతర శాఖ అధికారులు, సిబ్బంది హోళీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా డీసీపీ కార్యాలయంలో డీసీపీ రాజమహేంద్రనాయక్‌ను సీఐలు పి.దామోదర్‌రెడ్డి, అబ్బయ్యతోపాటు ఎస్ఐలు చెన్నకేశవులు, రాజేష్‌కుమార్, భరత్, హమీద్ తదితరులు హోళీవేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

**– జనగామ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో..:**

జనగామ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా అధ్యక్షులు భూక్యా వాసు నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు లకావత్ నరేష్ నాయక్, జీవీఎస్ జిల్లా అధ్యక్షులు కొర్ర రాజేందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ కొర్ర కాలురామ్ నాయక్, బీజేపీ నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్, ప్రముఖ గిరిజన నాయకులు ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

**– విశ్వబ్రాహ్మణ విశ్మకర్మ సంఘం ఆధ్వర్యంలో..:**

జనగామ జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో హోళీ పండుగను రంగులతో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందంగా ఆహ్లాదకరంగా పట్టణ పురవీధుల్లో ర్యాలీగా నిర్వహించి మహాద్భుతంగా వేడుకలను జరుపుకున్నారు. ముందుగా విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయం కురుమవాడలో అందరూ కలుసుకొని సంతోషంగా రంగులను చల్లుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా హోళీసంబరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దిగోజు నరసింహచారి, నారోజు రామేశ్వర చారి, దీగోజు సాంబచారి ఆధ్వర్యంలో సంఘపెద్దలు బతోజు సిద్ధిరాములు, సాతల్లి రాజు, సరబోజురాజు, చెల్లోజునవీన్, ముమ్మాడి గణేష్, కాసోజు సంతోష్, కాలూరి మల్లికార్జున్‌తోపాటు ఇతర సభ్యుల ఆధ్వర్యంలో బైకుర్యాలీ నిర్వహించి హోళీ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా హోళీ పండుగను జరుపుకున్నారు.





## సీఎం గారూ... ఆరు గ్యారంటీల అమలు ఎక్కడా..!?

### - గ్యారంటీలు అమలుచేసి ఘన్‌పూర్‌లో అడుగుపెట్టాలి

**రఘునాథపల్లి, మార్చి14 ప్రభాతవార్త :**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరుగ్యారటీలను అమలు చేసిన అనంతరమే స్టేషన్‌ఘన్‌పూర్‌లో అడుగుపెట్టాలని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండలపార్టీ ఇన్‌చార్జి వై.కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్యకర్యకర్తల సమావేశంలో జనగామ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్, మండల కో–ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్‌తో కలిసి మాజీ ఎంపీపీ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్ రావడాన్ని మేము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 420గ్యారంటీలు అయిన ఆరుగ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఆ ఆరుహామీలు నెరవేర్చాలన్నారు. అక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి దొంగహామీలతో... ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పార్టీ గుర్తుపైన గెలిచి అధికార దాహంతో బిడ్డ భవిష్యత్తు కోసం పార్టీమారి ప్రజాక్షేత్రంలోకి రావాలంటేనే బయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇక ఇప్పుడు ఇద్దరు దొంగలు కలిసి ఇక్కడ పెద్దఎత్తున సభ దేనికోసం పెడుతున్నారో మాకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో వాళ్ళు ఇచ్చిన హామీలకే డబ్బులు లేవని ఒకపక్క సీఎం పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి చెప్తుంటే మనస్థానికి ఎమ్మెల్యే 800కోట్లు తెస్తున్నా అంటుంటే విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి నేటికీ 14నెలలు అయినా తట్టెడు మట్టి కూడా పోయని శ్రీహరి 800కోట్ల రూపాయలు తెస్తున్నారంటే మళ్ళీ స్టేషన్ ఘనపూర్ ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టే విధంగా ఉందన్నారు. నిన్నటికి నిన్న ముళ్ళు కర్రపట్టుకుని మా నాయకుడు ఒక మండలంలో తిరిగి కనీసం రిజర్వాయర్‌లో నీళ్ళు ఉన్నా ఎందుకు కాలువలలో నింపుత లేరని నిలదీయగా ఈ రోజు వదిలారంటే మా నాయకుడు గానీ మా కార్యకర్తలు గానీ చెప్తేనే మీరు పనులు చేస్తారా అని ప్రశ్నించారు. ముళ్ళు కర్ర పట్టుకుంటేనే పనులు చేస్తా అంటే రేపటి నుండి మా ప్రతీకార్యకర్త ప్రతీగ్రామానికి వెళ్లి ప్రజలతో ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామనీ హెచ్చరించారు. రేపటి నుండి మా కార్యాచరణ కూడా ఇదేనని తెలిపారు. ఇక ఇప్పటికిప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నట్టుండి ఘనపూర్‌లో సభ పెట్టడం వెనుక ఏం ఆంతర్యంఉందో కూడా ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో ఉపఎన్నికలు రావడం ఖాయం అని... మా నాయకుడు రాజన్నగెలవడం కూడా ఖాయం అని అని అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నఫలంగా సభ ఏర్పాటుచేసి నియోజకవర్గానికి వస్తున్నట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రశ్నించే గొంతుక నోరు నొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో కూడా బీఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి రైతుల పక్షాన నిలబడి మాట్లాడినందుకు సభాపతి సస్పెండ్ చేయడాన్ని కూడా వారు తీవ్రంగా ఖండిస్తూ శనివారం పలు శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు లోకుంట్ల సృజన్, కావటి రాజయ్య, యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్, ముక్క పరశురాములు, జిల్లా నాయకులు కొర్ర రాజేందర్, గుండె గాదె కుమార్, యామాంకి కృష్ణ, నరేందర్ రెడ్డి, తిప్పారపు బాబు రావు, మాచర్ల శ్రీనివాస్, ఎడ్ల బాలరాజు, మద్దూరి సురేష్, ఇమ్మడిశెట్టి రఘురాం, ఎండి.రంజాన్, మార్కల మహేందర్, దుబ్బాక నర్సింహులు, ముప్పుడి యాదగిరి, చాట్ల ఆంజనేయులు, వల్లెపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్‌ల పంపిణీ

**రఘునాథపల్లి, మార్చి14 ప్రభాతవార్త :**

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ జోనల్ చైర్మన్ కూరెల్లి ఉపేందర్



మనవరాలు జశ్విత జన్మదిన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా స్థానిక బస్టాండ్ ఆవరణలో అవసరార్థులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూరెల్లి వేదకుమార్, కూరెల్లి వినయ్‌కుమార్, క్లబ్బుపూర్వ అధ్యక్షులు పండి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడుగా బక్కరాజు యాదవ్

**రఘునాథపల్లి, మార్చి14 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ గ్రామ కాంగ్రేస్ పార్టీ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రేస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా బక్క రాజు యాదవ్ నియామకం అయ్యారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 16న స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నందున యూత్ నాయకులు పెద్దఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో అడుగుపెట్టే నైతికత సీఎం రేవంత్‌రెడ్డికి లేదు

**జనగామ టౌన్, మార్చి14 ప్రభాతవార్త :**

ఇచ్చిన హామీలు అమలుచేయకుండా.. విద్యార్థి, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకుండా ఉద్యమాల గడ్డ అయిన జనగామ జిల్లాలో అడుగుపెట్టే నైతికత సీఎం రేవంత్‌రెడ్డికి లేదని జనగామ జిల్లా బీఆర్ఎస్‌వీ కోఆర్డినేటర్ రావుల తిరుమల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా, రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేయకుండా, రైతు భరోసా ఇవ్వకుండా, మహిళలకు ఇచ్చిన హామీలు అమలుచేయకుండా, విద్యార్థి నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకుండా ఉద్యమాలగడ్డ ఐన జనగామ జిల్లాలో అడుగుపెట్టే నైతికత సీఎం రేవంత్ రెడ్డికి లేదని, జనగామ జిల్లా బిఆర్ఎస్‌వి పక్షాన సీఎంను అడ్డుకుంటామని ప్రకటనలో పేర్కొన్నారు.

## హోళీ సందర్భంగా పిల్లలకు చిలకల దండ

**జనగామ, మార్చి14 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా కేంద్రం గుండ్ల గడ్డ కాలనీలో ఈశాన్విత, శ్రీ ఆదిత్యవిగ్నేష్ పటేల్ కి హోళీ సందర్భంగా చిలకల దండను కుటుంబ సభ్యులు వేసి



వేడుకను నిర్వహించారు. ఈ చిలకల దండ వేయడంలో ముఖ్య ఉద్దేశం 12ఏళ్ల లోపుబాల, బాలికలకు బాలారిష్టాలు తొలగిపోవాలని, ద్వేషం శత్రుత్వాన్ని కాల్చివేసి ప్రేమ అనే తీపిదండ తో పిల్లలకు తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తాతయ్య నాయనమ్మ శంకర్, రేణుక, తల్లిదండ్రులు శ్రీకాంత్–స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం ఆపండి

-భూపోరాట కమిటి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు జాతీయ రహదారి పక్కన సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపి వేయాలని నర్సంపేట భూ పోరాట కమిటి నాయకులు మంద ప్రకాష్‌బాబు, వేల్పుగొడ రాజు, గణిపాక సంజీవ, ఈదుల స్వామి, మాదాసి కృష్ణ, బొచ్చు భాస్కర్‌లు స్థానిక తహసీల్దార్ రాజేష్‌కు గురువారం వినతిపత్రం అందంచారు. ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సర్వే నెంబర్ 261లో గతంలో కొంతమంది అక్రమ నిర్మాణాలు ప్రయత్నం చేపట్టక 2010 నుంచి 2016 వరకు రాంనగర్ కాలనికి చెందిన దళితులు 4.06 విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు గుడిసెలు వేశామన్నారు. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికి స్థలాలు ఇస్తామని నాడు అధికారులు హామి ఇచ్చారన్నారు. ఇట్టి భూ పోరాటంలో దళితులపై కేసులు పెట్టగా జైలు జీవితం కూడా అనుభవించామన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని నాటి కలెక్టర్‌ను కొరగా 2011లో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే చేసి ప్రభుత్వ భూమిగా గుర్తించి హద్దులు పాతారు. కొంత కాలం తర్వాత ఇట్టి సర్వే భూములను కొంత మంది ఆక్రమణ దారులు తొలగించి ఆక్రమించారన్నారు. దీనిపై అధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు చేశామన్నారు. గత రెండు రోజుల నుంచి బానోతు లక్ష్మణ్ నాయక్ అనే వ్యక్తి వ్యాపార సముదాయాన్ని నిర్మాణం చేస్తున్నారు. ఈ సర్వే నెంబర్‌లో 30 ఏళ్ల క్రితం డిపిసిఎల్ కంపెనికి చెందిన పెట్రోల్ కంపెని కోసం 11గుంటల స్థలాన్ని రెవిన్యూ అధికారులు ఈజులుకు ఇవ్వడం జరిగిందన్నారు. పెట్రోల్ పంప్ మూత పడటంతో ఇట్టి భూమి కలిగానే ఉంటుంది. ఈ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరారు.

## 24 గంటల్లో నిందితున్ని పట్టుకున్న చెన్నారావుపేట పోలీసులు

-సిబ్బందిని అభినందించిన ఏసిపి



**చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త** చాకచక్యంతో చెన్నారావుపేట పోలీసులు నిందితున్ని 24గంటల్లోలోపు పట్టుకొని ఆదర్శనంగా నిలిచిన సంఘటన చెన్నారావుపేట మండలంలో శుక్రవారం నెలకొంది. మండలంలోని టేకులకుంట తండ గ్రామ శివారు ఇండ్యి తండలో బుధవారం రాత్రి బోడ బుజ్జి అనే మహిళ హన్మకొండలోని తన కూతురి ఇంటికి వెళ్లిందన్నారు. ఇదే సమయంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరపడ్డారన్నారు. ఇంట్లో ఉన్న 20తులాల వెండి, అరతులం బంగారపు కమ్మలు, నగదు రూపాయలు 70వేలు ఎత్తుకెళ్లారన్నారు. దీంతో బాధితురాలు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. దీంతో కేసు నమోదు చేసిన ఎస్సై రాజేష్ రెడ్డి సిబ్బందితో విచారణ వేగవంతం చేశారు. ఈ క్రమంలో దొంగతనానికి పాల్పడిన నిందితున్ని సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కాగా దొంగను చాకచక్యంగా పట్టుకొని సమర్థవంతంగా పనిచేసిన పోలీస్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్‌ను నెక్కొండ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ శాలువ కప్పి అభినందించారు. ఇలానే పోలీసులు పనిచేస్తే నేరాలను నియంత్రించి పోలీస్ శాఖకు ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందన్నారు.

## విజ్‌డమ్ హైస్కూల్‌లో వినియోగదారుల చైతన్య సదస్సు

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో విజ్‌డమ్ హైస్కూల్‌లో చైతన్య సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్ అధ్యక్షత వహించగా హన్మకొండ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్‌సింగ్ మాట్లాడుతూ వినియోగదారులకు తమకు కావలసిన వస్తువులను కొనే స్వేచ్ఛ ఉందని దానితోపాటు నాణ్యతను కూడా పొందవచ్చని, ప్రతి వినియోగదారుడు 2019మార్చి 15 నుండి రక్షణ చట్టం ప్రకారం తమకు చెందిన హక్కులైన భద్రత హక్కు, సమాచారం హక్కు ఎంపిక చేసుకునే హక్కు, విన్నవించుకునే హక్కు, నష్టపరిహారం పొందే హక్కు, వినియోగదారు విద్యను పొందే హక్కులను కలిగి ఉంటాడని వారు పేర్కొన్నారు. వినియోగదారుల మండలి వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో వినిమయం చేయబడే వస్తువు లేదా సేవలను పొందే వ్యక్తిని వినియోగదారుడంటారనిఇలాంటి వినియోగ దారులడు తాము కొంటున్న ప్రతి వస్తువును నిశితంగా పరిశీలించి వాటి నాణ్యతను పొందవచ్చని, భారత వినియోగదారుల చట్టంలోని అంశా లను హక్కులను తెలసుకొని జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, వినియోగదారుల మండల హన్మకొండ జిల్లా అధ్యక్షులు ప్రొషెసర్ రతన్ సింగ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వచ్ఛంధ సేవా సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, రవీందర్‌లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దీస్ దయాల్ స్పర్స్ యోజన పోస్టల్ స్కాలర్షిప్‌నకు విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త

జాతీయ పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో దీన్ దయాల్ స్పర్స్ యోజన స్కాలర్షిప్‌నకు విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు స్పందన, మామిడాల యశ్వంత్, 7వ తరగతికి చెందిన ఆసద్, షహజాద్, కొప్పు యశ్వంత్, సుశాంత్, రాజు, భవ్యశ్రీ, రిషితలు జిల్లా స్థాయిలో వివిధ అంశాల్లో ఉత్తమ ప్రాజెక్టులను సమర్పించినందుకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి నెలకు 500 రూపాయాల చొప్పున సంవత్సరానికి 6000 రూపాయలు స్కాలర్షిప్ కింద అందించినట్లు నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ రావు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ పాఠశాలకు చెందిన విద్యార్థుల ప్రతిభను కనబరిచి స్కాలర్షిప్లకు ఎంపిక కావడం అభినందనీయమని, పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అపూర్వ ప్రతిభను చూపి స్కాలర్షిప్లకు ఎంపిక విద్యార్థులను సుచేందర్ రావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ పోస్టల్ ఉద్యోగి అశోక్, గైడ్ టీచర్స్ రవీందర్‌లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.






## ఘనంగా హోలి సంబరాలు

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



హోలి మహోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ వ్యాప్తంగా ప్రజలు హోలి సంబరాల్లో మునిగి పోయారు. చిన్నా పెద్ద తేడా లేకుండా పలు రకాల రంగులను పూసుకొని సంతోషంగా ఆడుకున్నారు. హోలి ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తుందనే నేపథ్యంలో ప్రజలతో పాటు అధికారులు రాజకీయ నాయకులు, మహిళలు, యువకులు, ఎంతో సంబురంగా హోలి వేడుకలను నిర్వహించుకున్నారు. పట్టణంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు స్థానిక ఏసిపి కార్యాలయానికి పోయి సంబరాలు నిర్వహించుకున్నారు. యువకులు ప్రధాన రహదారిపై రంగులు రుద్దుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

### దుగ్గొండిలో....

మండలంలోని 34 గ్రామల్లో చిన్న పెద్దలు తారతమ్యం లేకుండా హోలి సంబరాలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఉదయం లేచి కాలకృత్యాలు ముగించుకొని చిన్న పెద్దలు వివిధ రంగులు కలుపుకొని సీసాలలో పోసుకొని ఒకరిమీద ఒకరు అనురాగ ఆప్యాయతల మధ్య చల్లుకుంటారు.



## అయ్యప్ప స్వామి 26వ వసంతోత్సవం ప్రతిష్టాపన మహోత్సవం

**నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త** నర్సంపేట, డివిజన్లోని మొట్టమొదటి అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణం చేసి శుక్రవారం నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26 సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి దేవాయలంలో గత 25 సంవత్సరాలు వేలాదిమంది అయ్యప్ప మాలధారణ ధరించి భక్తిశ్రద్ధలతో శబరిమలైకి వెళ్లి వస్తూ వారి యొక్క భక్తిని చాటుతూ వేలాదిమంది అయ్యప్ప స్వాములు నర్సంపేట పట్టణం నర్సంపేట డివిజన్లోని ఆరు మండలాల అయ్యప్ప స్వామి భక్తులు ఈ యొక్క దేవాలయం దర్శించుకొని వారి యొక్క భక్తిని ప్రతి సంవత్సరం మాలధారణతో చాటుతూ అయ్యప్ప స్వామి దీవెనలను పొందుచున్నారు. ఇలాగే రానున్న రోజుల్లో భారతదేశంలోని సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ హిందూ ధర్మం కోసమై ప్రతి ఒక్కరు పాటుపడుతూ మన యొక్క పూర్వీకుల కలలు నెరవేరుస్తారని ఆశిస్తూ హిందూ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పంజాల వెంకట్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతి లక్ష్మీనారాయణ, శ్రీ రామేశ్వరయ్య, దోమకుంట్ల సదానందం, చింతల కమలాకర్ రెడ్డి, సింగిరికొండ రవీందర్, సింగిరికొండ మాధవశంకర్, దొడ్డ రవీందర్, సైఫా సురేష్, దేవాలయం అయ్యగార్లు దేశిస్ మిశ్రా, ప్రణయ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# ఘనంగా హోలీ దినోత్సవాలు

*భూపాలపల్లి టౌన్, మార్చి 14, ప్రభాతవార్త*



రంగుల పండుగ హోలీ పర్వదినమున పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు పూసుకుని పండుగను విశిష్టంగా జరుపుకున్నారు .హోలీ పర్వదినం సందర్భంగా పట్టణంలో యువకులు ఉత్సాహంగా రంగులు చల్లుకొని వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. భూపాలపల్లిలో కార్మిక సంఘాలకు చెందిన ఐ ఎన్ టి యు సి ఏఐటియుసి తెలంగాణ బుగ్గని కార్మిక సంఘం తదితర కార్మిక సంఘాలు హోలీ పండుగను వారి కార్యాలయాలతో పాటు ఇతర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి సింగరేణి గృహంలో ఉత్సవాలను చేశారు. అదేవిధంగా పట్టణంలోని మహిళలు ఉత్సవాలను రంగులు చల్లుకొని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.

# ఘనంగా హోలీ వేడుకలు

*.చిట్యాల, మార్చి 14 ప్రభాతవార్త ;*



మండల కేంద్రంలో హోలీ వేడుకలను ప్రజలు, యువకులు, పిల్లలు ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ బద్ధమైన రంగులను చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుచూ అలాయి బలాయి తీసుకున్నారు. యువత రంగుల్లో తేలియాడారు. తాటి వనంలోకి వెళ్లి చిందులేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కట్టుకూరి మొగిలి ఆధ్వర్యంలో ప్రెస్ సోదరులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, కొక్కుల సదానందం, పుల్లూరి రమాదేవి సతీష్, చిలుకల రాజ కొమురయ్య, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ మిత్రులు, ప్రెస్ మిత్రులు, హోలి క్రీడల్లో పాల్గొని రంగుల్లో తేలి యాడారు. ప్రెస్ కమిటీ గజనాల మహేందర్, బుర్ర చక్రపాణి, చింతల మహేందర్, సామల ధనుంజయ, ఆకుల హరీష్, చింతకింది శ్రీనివాస్, కోడెల సదానందం,గుర్రం చందు, శంకర్, రంగాచారి, ఉపాధ్యాయుడు భద్రయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రాజు, శ్రీనివాస్, బి ఆర్ఎస్ నాయకుడు పువ్వాటి హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి కుమార్, టేకు రవి, టేకు వేణు, కుల ప్రతాప్, యువకులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

*చిట్యాల, మార్చి 14 ప్రభాతవార్త :*



మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన రైతు సూర కుమారస్వామి (40) చేసిన అప్పులు తీర్చలేక మానసిక విధులకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కుమారస్వామి అనే రైతు మండలంలోని గుంటూరు పల్లి గ్రామంలో మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి, మిర్చి పంటలను సాగు చేసినట్లు చెప్పారు. వంటలు దిగుబడి రాక, ఈ క్రమంలోనే తన కుమార్తె వివాహం జరిపించగా ఐదు లక్షల అప్పులు చేసినట్లు చెప్పారు. దీంతో మానసిక వేదనకు గురైన కుమారస్వామి గత నెల 19న వ్యవసాయ భూమి వద్ద క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్త ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సెకండ్ ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

# కోట గుళ్ళ గణపేశ్వరునికి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ

*గణపురం మార్చి 14 ప్రభాత వార్త*



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహితగణపేశ్వరాలయం కోటగుళ్ల లో హెలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మోదుగా తీగ దారి పూలతో స్వామివారిని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. మోదుగు పూలతో అలంకరించడం గత 13 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది అలంకరణ కార్యక్రమానికి ముందు ఆలయ ప్రాంగణంలోని గణపతి, నందీశ్వరుడు నాగదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. హోలీ పండుగ పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

*రేగొండ మార్చి 14 ప్రభాతవార్త :*



పంట చేనుకు నీళ్లు పెట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్ గురై రైతు మృతి చెందిన సంఘటన రేగొండ మండలం వెంకటేశ్వర్ల పల్లిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు, మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గోరికొత్తపల్లి మండ లంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన ఏట్టబోయిన రవి (49) గురువారం రాత్రి ఎస్సారెస్పీ కాలువలో నీటిని మోటార్ ద్వారా తన వారి చేనుకు పెట్టేందుకు కరెంటు వైర్ ను సరి చేస్తున్నాడు. ఈ క్రమంలో కాలువలోకి దిగి మోటార్ కు విద్యుత్ వైర్లు సరి చేస్తుండగా శాఖకు గురై అక్కడికి అక్కడికే కాలువలో పడి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై ఎన్ సందీప్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. నిరుపేద రైతు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అంబరాన్నంటిన హోళీ సంబరాలు

## రంగులమయంగా మారిన వీధులు

## ఘనంగా హోళీ వేడుకలను నిర్వహించుకున్న మండల ప్రజలు

*నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 14*

మండల వ్యాప్తంగా హోలీ సంబరాలను కవారం ఘనంగా నిర్వహించుకున్నారు.చిన్నా, పెద్దా కలిసి రంగులు చల్లుకుంటూ ఆనందాలను పంచుకున్నారు.మండలంలోని అన్ని పార్టీ కార్యాలయాల్లో, కాలనీల్లో, మైదానాలలో మహిళలు, పురుషుల ు,యువతీయు వకులు,చిన్నారులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులతో ముంచెత్తారు.మండల కేంద్రంలోని వాసవీ భవన్లో నార్కట్పల్లి గ్రామంలొని ఆర్యవైశ్యులంతా ఒకే చోట చేరి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.అందరూ ఒకే చోట చేరుకుని సంబరాలను నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆర్యవైశ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.హోలీ పాటలకు స్టెప్పులేశారు, మహిళలు కబడ్డీ ఆడి ఆనందకేళి జరుపుకున్నారు.సంబరాలలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్రావు, పట్టణ అధ్యక్షుడు ఇదుకుళ్ళ భిక్షమయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, కర్నాటి రమాదేవి శ్రీనివాస్, బిల్లకంటి గత శ్రీకాంత్, పట్టణ ఆర్యవైశ్యులు,వ్యాపారస్తులు, మహిళలు,యువతీ యువకులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హోళీ సంబరాలు

## ప్రతి ఒక్కరూ ఐక్యతతో హోళీ జరుపుకోవడం సంతోషకరం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త*

రంగుల పండుగ హోలీ వేడుకలు శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా చిన్న పెద్ద యువత మహిళలు తేడా లేకుండా ప్రజలు అనందోత్సవాల నడుమ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు బాటిల్లలో రంగు నీళ్ల తయారు చేసి తమ స్నేహితులపై చల్లగా, యువత ఒకరిపై ఒకరు రంగులు కోడి గుడ్లతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ద్విచక్రవాహనాలపై తిరుగుతూ ఒకరి కొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అపార్ట్మెంట్లు,గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో సామూహికంగా వేడుకలు జరిగాయి. హోలీ పండుగ అనేది చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులో మునిగి తెలుతూ బంధుత్వాలను స్నేహాలనుమరింత దగ్గర చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో హోళి పండుగను అంగరంగ వైభవంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల, ఉపాధ్యాయులు, మహిళలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్తో కలిసి హోళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐక్యతతో అందరూ కలిసి హోలీ పండుగను జరుపుకున్నందుకు అనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు స్కైలాబ్నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవినాయక్, దేశిడి శేఖర్రెడ్డి, 25వ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, ఎంఇఓలు బాలునాయక్, బాలాజీనాయక్,రవినాయక్, లక్ష్మణ్, వెంకన్ననాయక్, ఉద్యోగ సంఘం కన్వీనర్ మాలోతు దశరథనాయక్, జిల్లా అధ్యక్షులుకుర్ర కృష్ణకాంత్, రవినాయక్, రవితేజ, నాగు, బాలాజీ, లక్ష్మణ్, మక్లా, సైదులు, మంత్రు, భీమ్లా, వెంకన్న, శ్రీనివాస్,రవీందర్నాయక్, నాగునాయక్, సక్రు, హరినాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధనావత్ భాస్కర్నాయక్, తదితరులు సాల్గొన్నారు.పిఅర్టియు సంఘం అధ్వర్యంలో:పిఅర్టియు సంఘం అధ్వర్యంలో వసంతోత్సవ వేడుకల్లో మండల విద్యాధికారులు ఎల్.బాలునాయక్, వెంకన్న, లక్ష్మణ్, ఉపాధ్యాయులుగుడిపాటి కోటయ్యయాదవ్, కోల రాంరెడ్డి, రాజు, మైనం కృష్ణయ్య, ఏ కురువనాయక్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులుఅశోక్కుమార్, వెంకట్రెడ్డి, రాంరెడ్డి, ప్రభార్రెడ్డి, నిరంజన్రెడ్డి, పులిపాటి సత్యనారాయణ, రమేష్, రంగారెడ్డి, వడ్డగాని జానయ్యగౌడ్,శ్రీనివాస్, బాలు, సుదర్శన్రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శంకర్, భాషానాయక్ తదితరులు పాల్గొన్నారు. యాదవ సంఘం అధ్వర్యంలో,.మిర్యాలగూడ యాదవ సంఘం అధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారంఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)కి హోళీ పండుగ సందర్శంగా శుభాకాక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు సర్నాల వెంకన్నయాదవ్, గుడిపాటి కోటయ్యయాదవ్, యాదవ సంఘం పట్టణ అధ్యక్షులుకట్టెబోయిన శ్రీనివాస్యాదవ్, మందుల అశోక్కుమార్, జానపాటి శ్రీనివాస్, గంగుల బిక్షంయాదవ్, బచ్చన మహేష్యాదవ్తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు తిరునగరు భార్గవ్, తిరునగరు నాగలక్ష్మి,మిల్లర్స్ నాయకులు కర్నాటి రమేష్తో పాటు చిలుకూరి శ్యామ్లు హోళీ సంబరాల్లో పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడమండలం గోగువారిగూడెంలో యువకులు రంగులు చల్లుకుంటూ హోళీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగామిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో వంశీసాయి రైస్మిల్లులో హోళి సంబరాలు హమాలీ యూనియన్ అధ్యక్షులు కంచగంట్ల లింగయ్యయాదవ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్క నగేష్, బంటు రామచంద్రు, శివ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి రహిత నవసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు కారల్‌మార్క్స్

గార్ల, మార్చి14 ప్రభాతవార్త: మనిషిని మనిషి దోపిడిచేసే విధానాన్ని అంతం చేసే మార్గాన్ని చూపి శ్రమదోపిడిలేని నవసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు కారల్‌మార్క్స్ అని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. జర్మన్‌శాస్త్రవేత్త, ఆర్థిక, సామాజికశాస్త్రవేత్త, సోషలిస్ట్ విప్లవకారుడు కారల్‌మార్క్స్ 142వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో సిపిఎం ఆద్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా పార్టిమండల కార్యదర్శి అలవాల సత్యవతి ఏర్పాటు చేసిన కారల్‌మార్క్స్ చిత్రపటానికి జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు శ్రీనివాస్, నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు పనిగంటల తగ్గింపు, జీవించడానికి సరిపడ వేతనాలు, మెరుగైన పరిస్థితులు, ప్రజాస్వామిక హక్కుల కోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారి, భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయడంలో శ్రమదోపిడి తీరుతెన్నులపై ప్రపంచం మేలుకొలిపే విధంగా రచనలు చేశారని సూచించారు. అతికొద్దిమంది యజమానులు చట్టరిత్య దోచుకోవడంతో శత సహస్ర కోటేశ్వరులు కాగలుగుతున్నారని తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడన్నారు. శ్రమదోపిడి



అరికట్టేందుకు పోరాటమే మార్గంగా సమసమాజ నిర్మాణానికి బాటలు వేశారన్నారు. దోపిడి లేని నవసమాజ స్థాపనకు తనజీవితాన్ని త్యాగం చేసిన విప్లవకారుడని, మహోన్నతుడని కొనియాడారు. కారల్‌మార్స్క్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు అలవాల రామకృష్ణ, సంగు నాగేంద్ర పవన్ కుమార్, నాగేశ్వరరావు, శ్యామ్, కందునూరి సుజాత, నాగమణి, ఉమావతి, తదితరులున్నారు.





# ఘనంగా హోలీ వేడుకలు

మరిపెడ,మార్చి14,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. వివిధ రకాల రంగులను ఒకరిపై ఒకరు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కులమతాలకు అతీతంగా చిన్నపెద్దా తారతమ్యం లేకుండా ఇంటి నుండి బయటకు వచ్చి కేరింతలు కొడుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు బోడ నాగేందర్, అధ్యక్షులు శ్రీకుమార్ మహేందర్, సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి శ్రీశైలం, శన్వాజ్, ఉపేందర్, వెంకన్న, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రంగురంగుల హోళి సంబురాలు

గార్ల, మార్చి14 ప్రభాతవార్త:



ప్రకృతి పరమైన వివిధ రంగులను, కుంకుమలను చల్లుకొని మండలంలోని యువతి యువకులు, పోలీస్‌సిబ్బంది, మహిళలు, ప్రముఖులు, నాయకులు శుక్రవారం ఆనందోత్సవాల నడుమ రంగురంగుల హోళిపర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రతియేటా పౌర్ణమికి ముందు రోజు పరమేశ్వరుడు తన మూడోకన్ను తెరిసి కాముడిని భస్మీపటలం చేసినందుకు గాను ప్రతి యేటా హోళి ముందు రోజు రాత్రి కాముడిని దహనం చేయడం ఆనవాయితిగా వస్తుందని పురాణాలు చెపుతున్నట్లు ప్రముఖులు పెర్కోన్నారు. పిల్లలు వారం పాటు ఆడుకున్న హోలి కర్రలతోను, యువత, ప్రజలు పౌర్ణమి గురువారం రాత్రి గడ్డితో బొమ్మను చేసి దహనం చేశారు, స్థానిక నెహ్రూసెంటర్‌లో ప్రముఖులు పిడకలు, కర్రలు పేర్చి కాముడిని దహనం చేయడం మరుసటి రోజున హోళీ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మండల కేంద్రంలో వివిధ పార్టిల నాయకులు, యువత, ప్రముఖులు, బావలు, మరిధి, వదిన మరదల్లు వరుస, స్నేహితులు ఒకరినోకరు కలుసుకొని రంగులు చల్లుకొని హోళీపండుగను సంబురంగా జరుపుకున్నారు. పోలీస్‌సిబ్బంది కుంకుమలు చల్లుకొని హోళిశుభాకాంక్షలు తెలుపుకున్నారు. 10వ తరగతి పూర్వ విద్యార్థులు వడ్లమూడి దుర్గాప్రసాద్, మాచర్ల సుందర్‌కుమార్, భద్రునాయక్, కొందరు కలిసి తమ మిత్రుల ఇంటివద్దకు వెళ్ళి కుంకుమలు చల్లుకొని కుటుంబ సభ్యులకు హోళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా హోళీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# రోడ్డుప్రమాదంలో గార్లకు చెందిన ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు

గార్ల, మార్చి14 ప్రభాతవార్త:





గార్లమండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలైప విషాదసంఘటన శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం పట్టణంలో జరిగింది. మండల కేంద్రంలోని తూర్పు ఆంజనేయస్వామి దేవాలయం బజారుకు చెందిన బండి ఉపేందర్, బోళ్ళ వీరన్న ఇద్దరు వ్యక్తులు బ్రతుకుతెరువు కోసం భార్య,పిల్లలతో సహ గత రెండు, మూడు నెలల క్రితం కొత్తగూడెం పట్టణానికి వెళ్ళి సుతారి పనులు చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు. పనుల నిమిత్తం ఇద్దరు వ్యక్తులు ద్వీచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో లక్ష్మీదేవిపల్లి వద్ద కారుఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రగాయాలపాలు కావడంతో స్థానికులు హుటాహుటీనా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. పండుగ వాతావరణంలో రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలు కావడం స్థానిక కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతం అవుతున్నారు.

# చెరువు మట్టి తోలకాలకు వెళ్తూ ప్రమాదానికి గురైన మినీ టిప్పర్ లారీ..?

-డ్రైవర్‌కు తప్పిన ప్రమాదం

**బయ్యారం,మార్చి14,ప్రభాతవార్త:** మండలంలోని బయ్యారం పెద్దచెరువులో కొంతమంది ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులో మట్టి తోలేందుకు రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా మినీ టిప్పర్ లారీలు వినియోగిస్తున్నట్లు సమీప గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గురువారం రాత్రి బయ్యారం చెరువు నుండి మట్టి తోలేందుకు వెళ్లిన టిప్పర్‌లు ఒకదాని వెనుక ఒకటి వెళ్తుండగా వెనుక ఉన్న టిప్పర్ ముందు ఉన్న టిప్పర్‌ను బలంగా ఢీకొనడంతో వెనుకున్న టిప్పర్ ప్రమాధానికి గురై ముందుభాగం ధ్వంసమైనట్లు సమాచారం. చెరువు మట్టిని ఇటుక బట్టీల వారు తరలిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. చెరువు మట్టి తోలకాలకు అసలు అనుమతి ఉందా, వాహనం ఎక్కడి నుండి వచ్చింది, వాహన యజమాని ఎవరు, ప్రమాధ సమయంలో డ్రైవర్‌కు గాయాలైయ్యాయా అనే విషయాలు తెలియాల్సి ఉంది.



-దీనిపై ఎస్సైని వివరణ కోరగా కోటగడ్డ చెరువు సమీపంలో మినీ టిప్పర్ ప్రమాధానికి గురైన విషయం వాస్తవమే ఎవరికి గాయాలు కాలేదని దానికి సంబందించి ఎవరి నుండి పిర్యాదు అందలేదని తెలిపారు.

-తహశీల్దారు బి.విజయను వివరణ కోరగా బయ్యారం చెరువు మట్టి తోలకాలపై ఎవ్వరికి అనుమతులు ఇవ్వలేదని, అక్రమంగా మట్టి తోలకాలు నిర్వహిస్తే అట్టి వాహనాలను సీజ్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# హోలి వేడుకల్లో చిన్నారుల కోలాహలం

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి14,ప్రభాతవార్త: హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా హోలి సంబరాలు జరుపుకున్నారు. హోలి పర్వదినం సందర్భంగా స్థానిక బచ్‌పన్ స్కూల్లో హోలి సంబరాలను ఘనంగా నిర్వహించారు. చిన్నా రులు వివిధ రంగులను తమ తమ స్నేహితులకు ఒకరిపై ఒకరు చల్లుకొని హోలి వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు. ఈ మేరకు పిల్లల తల్లిదండ్రులతో పాటు, ఉపాద్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు.



# కురవిలో ఘనంగా హోలి సంబరాలు

కురవి,మార్చి14,ప్రభాతవార్త:



హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని కురవి మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు హోలి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలోని స్థానిక గుడిసెంటర్ వద్ద ప్రజలు చిన్నాపెద్ద తారతమ్యం లేకు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలి శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడిపారు.

# ఘనంగా హోలి వేడుకలు

మహబూబాబాద్ బ్యూరో,మార్చి14,ప్రభాతవార్త: హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా, కులమతాలకు అతీతంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో లింగాల వీరభద్రం, బానోత్ ప్రసాద్ నాయక్, తేజావత్ శంకర్, గాడిపెల్లి వెంకన్న, చెన్నా సీతా రాములు, కొత్త యుగందర్‌రెడ్డి, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ యోగా నృసింహుడి తెప్పోత్సవం, డోలోత్సవం

## భక్తులతో నిండిన కోనేరు

ధర్మపురి ప్రభాతవార్త:





ధర్మపురి శ్రీ లక్షీ మ్నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మరో ప్రధాన ఘట్టమైన శ్రీ యోగ లక్షీ మ్నరసింహస్వామి తెప్పోత్సవ, డోలోత్సవ కార్యక్రమాలను శుక్రవారం వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని అన్ని ఆలయాల్లో ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో శ్రీ యోగా నరసింహస్వామి ఉత్సవమూర్తులను పల్లకిపై ఆశీనులను చేసి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో దేవాలయం నుండి బ్రహ్మ పుష్కరిణి ( కోనేరు) వరకు ఊరేగింపుగా తీసుకు వచ్చారు. తదుపరి తెప్పోత్సవంలో భాగంగా స్వామివారు కోనేరులో ఐదు ప్రదక్షి ణలు చేయగా అంతకుముందే కోనేరులోకి వేలాదిమంది భక్తులు స్వామివారి కోసం వేచి ఉండగా కొనేరంతా భక్తులతో నిండిపోయింది .కోనేరులో స్వామివారి వెంట భక్తులు ప్రదక్షణ చేస్తూ, బుకా గులాలు చల్లుతూ స్వామివారిని దర్శించుకున్నారు. తదుపరి డోలోత్సవంలో భాగంగా స్వామివారిని కోనేరులో గల మంటపం పైకి తీసుకువెళ్లి మంటపంలో ఏర్పాటు చేసిన ఊయలపై అశీనులను చేశారు. అర్చకులు మరోసారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు క్యూలైన్ల ద్వారా మంటపం పైన ఉన్న స్వామివారిని మరోసారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు . ఉదయం నుండి రాత్రి వరకు కోనేరులో భక్తుల సందడి కనిపించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సి ఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సతీమణి

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సతీమణి పద్మిని దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకుని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సిబ్బంది ఉన్నారు.

# అర్ధరాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అర్ధరాత్రి సమయంలో



జగిత్యాల టౌన్ కోరుట్ల, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ లలో ని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. అర్ధరాత్రి సమయంలో పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మెట్పల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీడీ బుక్‌ను పరిశీలించారు. ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు, విధులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి డ్యూటీ వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## అపరశబరిమలై.. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో...

# అంగరంగ వైభవంగా 26వ వార్షికోత్సవ పూజలు

## కదలివచ్చిన భక్తజనం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపర శబరిమలైగా విరాజిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ శివారులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి అయ్యప్ప జన్మనక్షత్రం ఉత్తర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని, 26వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆనాడు ప్రజలు, భక్తులు ఇచ్చిన 2కోట్ల రూపాయల విరాళాలతో ఈహాలోక వైకుంఠంగా, సర్వదేవత మూర్తుల నిలయంగా రూపుదిద్దుకున్న జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం, రాష్ట్రంలో అనేక అయ్యప్పస్వామి ఆలయాల నిర్మాణానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి ఆలయాన్ని గత నెల రోజులుగా శుద్ధి చేసి, సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాన్ని సప్తవర్ణాల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ గుడవర్తి శ్రీనివాసశర్మ, సహాయ అర్చకులు ప్రేమ్ నారయణ మిశ్రాల ఆధ్వర్యంలో ఉదయం 5.30 ని॥లకు మొదలైన ప్రత్యేక పూజ కార్యక్రమాలు రాత్రి మహాపడిపూజ కార్యక్రమం ముగిసాయి. తొలుత సుప్రభాత సేవ, గణపతిపూజ, రక్షబంధనం, మండపారాదన, అష్టోత్తర (108) కలశాలతో ప్రత్యేక పూజ, గణపతిహోమం, నవగ్రహ రుద్ర, మూలమంత్ర హోమం, జయాదిహోమం, బలిహారణ, మహాపుర్ణాహుతి, నవవిద అభిషేకాలు, అష్టదశ, అష్టోత్తర కలశ ఘటాభిషేకములు, హారతి, మంత్రపుష్పములు, శాస్రోక్తంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ఎనిమిండ్ల రాజేం ద్రప్రసాద్ గురుస్వామి, ఆధ్వర్యంలో అన్ని విధాల ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంగా జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ గత సంవత్సరం రెండోవ పుష్కర మహా కుంభాబిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. సంవత్సర కాలంగా ఆలయ ప్రాంగణంలో రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని తట్టుకునేందుకు ఆలయ ప్రాంగణాన్ని ఆనుకుని ఉన్న మరింత స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, విస్తరణ కార్యక్రమాలు భక్తుల సౌకర్యార్థం ఆలయ పైభాగంలో శాశ్వత నీడనిచ్చే షెడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. భక్తులు ఆలయంలో జరుగుతున్న అభివృద్దికి వారి ఇష్టానుసారంగా ముందుకు వచ్చి సహకరించాలని జయేందర్ గురుస్వామి విజ్ఞప్తి చేసారు. అనంతరం ఆలయంలో 12గంటల ప్రాంతంలో సర్వంగా సుందరంగా వజ్రవైదుర్యాలతో పసిడి హారాలతో, సప్త వర్ణాల పుష్పాలతో అలంకరించిన స్వామి వారి మూలవిగ్రహానికి ప్రత్యేక హారతులు అందజేసారు. భక్తులు తీర్థ ప్రసాదాలు అందుకున్న అనంతరం ఆలయంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 7గంటలకు ప్రారంభమైన 26వ వార్షికోత్స ప్రత్యేక మహాపడిపూజ కార్యక్రమం రాత్రి 11గంటల వరకు జరిగింది. ఈ మహాపూజ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారులు సరిత మల్లారెడ్డి, ముక్క నారయణ, బచ్చు శివకుమార్, ఎల్లారెడ్డి గురుస్వామి, అయిత శివప్రసాద్ గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, పి ప్రభాకర్ రావు గురుస్వామి, సామాల ప్రతాపరెడ్డి గురుస్వామి, వి మురళి గురుస్వామి, ఎ శ్రీధర్ గురుస్వామి, చిన్ని వెంకట్ రెడ్డి గురుస్వామి, సామాల వెంకట్‌రెడ్డి, సహార శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, దామోదర్ గురుస్వామి, బ్రహ్మజీ గురుస్వామి, శివకుమార్ గురుస్వామి, వేణు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, సాంబయ్య గురుస్వామి, మధు గురుస్వామి, బోనగిరి రాజేందర్ గురుస్వామి, ముక్క మనోహర్, అయ్యప్ప శ్రీనివాస్‌లతోపాటు వందలాది మంది అయ్యప్ప భక్తులు, మహిళు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

# ఏప్రిల్ 9 నుండి ఎస్ఏ - 2 పరీక్షలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు వార్షిక పరీక్షలు(ఎస్ఏ - 2) ఏప్రిల్ 9 తేదీ నుండి 17వ తేది వరకు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. 9వ తేదిన తెలుగు, 10వ తేదిన హిందీ, 11వ తేదిన 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు తెలుగు, 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఆంగ్లము, 12వ తేదిన ఒకటి నుండి 5వ తరగతి వరకు ఆంగ్లము, 6, 7 తరగతులకు సాంఘిక శాస్త్రము, 8,9 తరగతులకు గణితము, 13వ తేదిన ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు గణితము, 6, 7 తరగతులకు సామాన్య శాస్త్రము, 8, 9 తరగతులకు భౌతిక శాస్త్రము, 16వ తేదిన ఒకటి నుండి 5వ తరగతి వరకు ఈవిఎస్, 6, 7 తరగతులకు గణితము, 8, 9 తరగతులకు జీవశాస్త్రము, 17వ తేదిన 8, 9 తరగతి వరకు సాంఘిక శాస్త్రము నిర్వహించడం జరుగుతుందని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఒకటి నుండి 7వ తరగతి వరకు పరీక్షలు 9 గంటల నుండి 11.30 వరకు, 8 తరగతి కి 9 గంటల నుండి 11.45 వరకు, 9వ తరగతికి ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

# పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులు హోలీ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్ కలెక్టర్ బిఎస్ లతా దేవి జిల్లా విద్యాధికారి రాము గారిని కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు

# నూతన భవనాన్ని ప్రారంభించిన సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో నూతనంగా నిర్మించబడిన ఇంటిని శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రారంభించారు. ఈ నూతన భవనాన్ని కరీంనగర్ రూరల్ ఏసిపి గా విధులు నిర్వహిస్తున్న ఎసీస్పీ శుభం ప్రకాష్ కు కేటాయించగా అందులో అయన నివాసముండనున్నారు.పోలీసు కమిషనర్‌తోపాటు రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపిఎస్, ఆర్ఐ లు శ్రీధర్ రెడ్డి, సురేష్, పోలీసు హౌసింగ్ ఏ.ఈ. కన్నా తో పాటు అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



# పక్కాగా సీఎం పర్యటన ఏర్పాట్లు

## సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే – జిల్లా అధికారులు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఈనెల 16న స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో శుక్రవారం నియోజకవర్గంలోని శివునిపల్లి శివారులో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీఓలు వెంకన్న, గోపీరామ్, సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పర్యవేక్షించారు. ముందుగా హెలీప్యాడ్, సభాస్థలికి సంబంధించిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా దిశానిర్దేశం చేశారు. డయాస్, గ్యాలరీ, రైలింగ్‌లను, పార్కింగ్ స్థలంవద్ద, సభా ప్రాంగణానికి కొంచెం దూరంలో తాగునీటి సౌకర్యం, అలాగే నీడ కోసం షామియానాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.



ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, సరిపడా ఔషధాలు, ముందస్తు జాగ్రత్తలో భాగంగా అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సరిపడా సానిటేషన్ సిబ్బందిని నియమించుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభా ప్రాంగణం ఏర్పాట్ల పరిశీలన..

**హన్మకొండ బ్యూరో, మార్చి 14. ప్రభాత వార్త.**
వరంగల్‌లో బీఆర్ఎస్ "భారీ బహిరంగ సభ స్థలి" ఏర్పాట్లను పరిశీలించిన "మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు , ఎర్రబెల్లి దయాకర్ రావు , శిళీ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఏప్రిల్ 27న జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం వరంగల్‌లో సభ ఏర్పాట్లపై పార్టీ నేతలతో చర్చించి బహిరంగ సభకు అవసరమైన మార్పులు, సూచనలను చేశారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరవనున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు, పార్టీ శ్రేణులకు హరీష్ రావు గారు సూచించారు.



# సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే పండుగ హోలీ

## కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి

**బ్యూరో**
మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే పండుగలను ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యులు, ఎస్పీ కిరణ్ ఖరే, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి సహజ సిద్ధమైన రంగులతో హోలీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ హోలీ పండుగ విభేదాలను తొలగించి స్నేహం, ఐక్యతను పెంపొందించే ప్రత్యేకమైన పర్వదినమని పేర్కొన్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఆనందంగా రంగులు చల్లుకుంటారని తెలిపారు. సమాజంలో అందరూ సఖ్యతగా, సోదరభావంతో కలిసిమెలిసి ఉండేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ వేడుకలో కలెక్టర్ సతీమణి, క్యాంపు సిబ్బంది పాల్గొని హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. కలెక్టర్ మరియు ఎస్పీ కలిసి రంగులు చల్లుకుని, సంతోషాన్ని పంచుకున్నారు.

## గోవింద నామస్మరణతో

# మారుమోగిన కొడవటంచ జాతర

### వైభవంగా నరసింహుడికి పెద్ద రథోత్సవం

### భారీగా తరలివచ్చిన భక్తులు



**రేగొండ, మార్చి 14 ప్రభాతవార్త :**
భక్తుల కోరిన కోరికలు నెరవేర్చే ఇలవేల్పు దైవంగా పేరుగాంచిన సుప్రసిద్ధ శ్రీ కొడవటంచ లక్ష్మీ ్మనరసింహస్వామి జాతర భక్తుల గోవింద నామస్మరణతో మారుమోగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శుద్ధ పాల్గుణ పౌర్ణమి రోజున జాతర ప్రారంభమైంది. ఉదయం స్వామివారికి ప్రత్యేక అర్చనలతో అర్చకులు పూజలు ప్రారంభించారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి పెద్ద రథోత్సవాన్ని నిర్వహించారు. లక్ష్మీ ్మ నరసింహ స్వామిని ప్రత్యేక అలంకరణ చేసి పెద్ద రథోత్సవం పై ఆలయ ఆవరణంలోని వీధుల గుండా పూజార్ల మంత్రోత్సవాల నడుమ, డప్పు చప్పుళ్లతో, కోలాటాలతో ఊరేగింపు నిర్వహించారు. జాతర ప్రారంభం అవ్వడంతో భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు సమర్పించారు. తమ కోరికలు నెరవేరిన భక్తులు, మొక్కులు నెరవేరాలని లక్ష్మీ ్మ నరసింహ స్వామిని వేడుకునే భక్తులు గుర్రం, మేక, ఏనుగు ఆకారంలో ప్రభ బండ్లను ఏర్పాటు చేసి జాతరకు తీసుకువచ్చారు. ఈ ప్రభ బండ్లు జాతరలో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎడ్లబండలో తరలివచ్చి జాతరలో విడిది చేశారు. భూపాలపల్లి, పరకాల నుండి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక వాహనాలను నడిపారు. భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బొందబస్తు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముల్కనూర్ బిక్షపతి, ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్ ఆధ్వర్యంలో జాతరలో ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పరిశీలించారు. రేగొండ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ హిమబిందా ఆధ్వర్యంలో జాతరలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు వైద్య చికిత్సలో అందించారు. జోగయ్య పల్లి నుండి కనుకుంట్ల వంశం విజేందర్ ఇంటి నుండి స్వామివారి పాదాలను ప్రత్యేక పల్లకిలో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జాతరకు వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పెద్ద రథోత్సవంలో పాల్గొన్నారు. ఆయన వెంట ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, ఆలయ





# రాములవారి సన్నిధికి చేరిన కోటి గోటి తలంబ్రాలు





**బయ్యారం, ప్రభాత వార్త, మార్చ్ 14:**
బయ్యారం మండలం కేంద్రంలోని రామాలయ కమిటీ ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాలను భద్రాద్రి రాములవారి సన్నిధికి బయ్యారం మహిళ భక్తులు చేర్చారు. గత 15 రోజులుగా బయ్యారం రామాలయం టెంపుల్ లో మహిళలుకోటి తలంబ్రాలను గోటితో వలిచి అట్టి తలంబ్రాలనుకమిటీ ఆధ్వర్యంలో అర్చకులు మహిళలు శుక్రవారం భద్రాచలం సీత రామచంద్ర స్వామి వారి ఆలయంలో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లోబయ్యారం రామాలయం అర్చకులుసుదర్శన చార్యులు మహిళలు పాల్గొన్నారు.

# హోలీ ప్రజలజీవితాల్లో రంగుల వెలుగులు నింపాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
హోలీ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలనిజిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాల్లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పాల్గొని ఆనందోత్సవాలమధ్య రంగుల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒకటి చేసే ఈ హోలీ పండుగ వేడుకలు ప్రజలందరి జీవితాలలో సంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ హోలీ పండుగను జిల్లా ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ వేడుకలో ఆర్డీఓ గోపీరాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొని కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రంగు బొట్టు పెట్టారు. అలాగే వారందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. అనంతరం అలాయ్ బలాయ్ తీసుకొని ధూం ధాంగా హోలీసంబరాలు చేసుకున్నారు.